Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 9-9-42 * No. 151

డా॥శ్యామప్రసాదుముఖర్జీ-వైస్రాయిసంభాషణలు

ఢిల్లీలో పార్టీనాయకుల సమాలోచనలు

ప్రభుత్వమునకు విన్నవించు సమిష్టిసూచనల విశేషములు

భారతస్వాతంత్ర్యం, జాతీయప్రభుత్వ నిర్మాణావశ్యకత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:—

డా॥ శ్యామప్రసాదముఖర్జీ యీరోజు వైస్రాయిగారితో ఒకగంట మాట్లాడిరి.

ఆ సంభాషణ అయిన తరువాత పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ వారును వైస్రాయిగారును పూర్తిగా అన్నివిషయములును నిష్కల్మషంగా చర్చించినట్లు చెప్పిరి. అంతకంటె ఎక్కువచెప్పటానికి వీలులేదనిరి.

అయితే యిక్కడ రేపటినుంచి జరుగనున్న పార్టీనాయకుల సమావేశం ఒక పద్ధతిని నడుచునని వారుస్పష్టముచేసిరి. ప్రభుత్వ వైఖరి యేవిధంగాఉన్నా యీ సమావేశ కార్యక్రమము మాత్రము నిర్ణయించబడినది.

డా॥ ముఖర్జీ గారు హిందూమహాసభ తీర్మానాంతరార్థమును తెలియజేసి బ్రిటిషు ప్రభుత్వంవారు భారతీయులకు అధికారమును సంక్రమింప జేసేటట్లయితే యుద్ధ ప్రయత్నాలతో అధికంగా జరగటానికి వీలయ్యేటట్లు సర్వపక్ష ప్రభుత్వము స్థాపింపబడుననిన్ని, యుద్ధసమయంలో వివాదాంశాలన్నింటిని ఆపియుంచునట్లును హిందూమహాసభ వైఖరిని తెలియజేసిరని యునైటెడు ప్రెస్ వార్తలో గలదు.

వైస్రాయిగారు తమ అభిప్రాయములను దెల్పినట్లును, యీ అంశాలపై యేమిన్నీ యిదమిద్ధమని చెప్పనట్లును తెలియుచున్నది.

సమష్టి సూచనలు

ఢిల్లీలో నేడు రేపు పార్టీనాయకుల మధ్య జరిగే సంభాషణల ఫలితంగా భారత ప్రభుత్వమునకు సర్వాంగీకారమైన సూచనలు జేసేటట్లు తెలియుచున్నది.

ఆ సూచనలు మొత్తముమీద హిందూమహాసభ తీర్మానము ననుసరించేటట్లున్నవి. డా॥ ముఖర్జీగారు పంజాబులోను ఢిల్లీలోను జరిపిన చర్చలసందర్భంలో వాటినంతా ఆమోదించినట్లు తెలుస్తుంది.

ఢిల్లీ చర్చలలో పాల్గొనుటకు కొత్తగా వచ్చినవారిలో సర్ చోతురాం, ఖాన్‌బహదూరు అల్లాబక్షు (సింధు ప్రధాని) డక్కానవాబుగారలు గలరు. సి. రాజగోపాలాచారిగారు ఫజులులుహకుగారు రారని చాలా విచారంగా ఉన్నారు.

ఈ చర్చలలో ముఖ్యంగా తేలిన అంశములు వైటికి తెలిసినంతవరకు అతివ్యాప్తంగా ఉన్నవి. వారు కోరే ప్రధానాంశములీ క్రిందివిధముగా నుండును:—

(1) భారత స్వాతంత్ర్యమును ప్రకటించవలెను.

(2) భారత జాతీయప్రభుత్వమునుస్థాపించుటకును, ఆ ప్రభుత్వమున కధికారమును సంక్రమింపజేయుటకును బ్రిటిషుప్రభుత్వము రాయబారముల ప్రారంభించవలెను.

3. భారతజాతీయప్రభుత్వం ముఖ్యమైన పక్షముల ప్రతినిధులు గల్గి సమష్టిప్రభుత్వముగా ఉండవలెను.

4. అధికారం మార్పుతో ఇండియా ఆఫీసుగూడా రద్దు కావలెను.

5. రాష్ట్రీయ ప్రభుత్వాలను గూడ పైదెల్పిన విధంగానే నిర్మించవలెను.

6. భారతజాతీయ ప్రభుత్వము ఆక్సిసు రాజ్యాలమీద పోట్లాడునట్లు తమ నిశ్చయమును ప్రకటిస్తూ ఆ రాజ్యాలతో ప్రత్యేకం సంధిచేసుకోమని స్పష్టము చేయవలెను.

7. భారతజాతీయ ప్రభుత్వము మిత్రమండలి రాజ్యాలతోబాటు సమంగా యుద్ధవిధానము కల్గియుండవలెను.

(8) ప్రధాననేతానే యుద్ధ కార్యములు నడుపుటలో అధికారముగల్గి యుండవలెను.

(9) భారతజాతీయప్రభుత్వము భారతదేశాన్ని పారిశ్రామికంగాను, సైనికంగాను అభివృద్ధిచేసే మార్గాన్ని అనుసరించవలెను.

(10) భారతప్రభుత్వ భవిష్యత్తును జాతీయప్రభుత్వం నిర్మించు కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లీ నిర్ణయించవలెను. అల్పసంఖ్యాకపక్షములు తమకేమైన తగాదా అంశములున్నయెడల వాటిని అంతర్జాతీయ న్యాయనిర్ణయ సంఘము పరిష్కారము చేయవలెనని కోరవచ్చును.

కే. యం. మున్షీగారి సహకారం

బొంబాయి, సెప్టెంబరు 8:—

డా. శ్యామప్రసాదముఖర్జీగారి ఆహ్వానానికి సమాధాన మిస్తూ కే. యం. మున్షీగారు ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభ నివారణకు హిందూ మహాసభ చేసేప్రయత్నాలలో సహకారంచేయ నిష్టంతో ఉన్నట్లు తెలియజేసిరి.

శ్రీ రాజగోపాలాచారి ప్రత్యుత్తరము

మద్రాసు, సెప్టెంబరు 8:—

శ్రీరాజగోపాలాచారిగారిని డా. ముఖర్జీగారు గారి ఆహ్వానంప్రకారం ఢిల్లీ పోతున్నారా అని అడుగగా వారిట్లు చెప్పిరి:—

"కలకత్తానుంచి డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారి అచ్చుప్రకటన నాకు వచ్చినది. నేను నిన్న జవాబువ్రాస్తూ యెప్పుడు నావల్ల ఉపయోగముంటుందో తోచే అప్పుడు నన్ను ఉపయోగించుకోవచ్చునని తెలియజేసితిని. నన్ను వెంటనే ఢిల్లీ బయలుదేరిరావలెనని యీఉదయమె తెలియజేసిరి. కాని డా॥ ముఖర్జీగారు జిన్నాగారితో ముందు మాట్లాడటమైనతరువాత నేను జెల్లితే ఉపయోగంగా ఉండవచ్చు. అంతేగాకుండ ప్రభుత్వంవారు రాయబారాలు జరపాలనే ఆదుర్దా నేమాత్రం కనబరచనపుడు యీ సమయంలో నేను ఢిల్లీ వెళ్లటానికి సమయం కానదనిపిస్తుంది."

జిన్నాగారి ఢిల్లీప్రయాణం

బొంబాయి, సెప్టెంబరు 7:—

జిన్నాగారు యీవారాంతమునకు ఢిల్లీ పోతున్నారు. మహాసభ తీర్మానముమీద అభిప్రాయం తెలుపవలసిందిగా పత్రికా ప్రతినిధులుకోరినా ఆయన యీవిషయంలో చర్చలోదిగటంలేదనిరి. ఆయన డా॥ ముఖర్జి గారితో మాట్లాడటానికి ముందు యేమేన్నీ వైటికిచెప్పటం యిష్టంలేకుండా ఉండియుండవచ్చు. డా॥ ముఖర్జీగారువచ్చి జిన్నాగారితో మాట్లాడితే అభ్యంతరముండదు. ఉభయులకు సంభాషణలు జరుగవచ్చునానే అనుకొనుచున్నారు. ప్రస్తుతము ప్రభుత్వంవారు మతసమ్యవిషయంలో పరిష్కారానికి పూనుకుంటే తప్ప యీ సమావేశాల ఫలితంగా యేమిన్నీ తేలక పోవచ్చు. ఏ సంగతి డా॥ ముఖర్జీ వైస్రాయితో మాట్లాడిన తర్వాత తేలుతుందని ఓరియంటు ప్రెసు తెలుపుచున్నది.

ప్రభుత్వవిధానం మారుతుందా?

(ప్రత్యేకవిలేఖిరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:—

న్యూఢిల్లీలో నేడు యేదో కొంత ఆశాజకమైన పరిస్థితి యేర్పడ్డది. ఈ వారం పార్లమెంటు సమావేశమైనప్పుడు చర్చిలు ప్రధాని చేసే స్టేటుమెంటులో భారతదేశ పరిస్థితినిగురించి ఒకప్రకటన చేస్తాడని నాకు తెలుస్తున్నది. కాని, ప్రభుత్వవిధానంలో క్రొత్త మార్పు వచ్చే సూచన ఉన్నట్లు యెవరున్ను యిక్కడ అనుకొంటున్నవారు లేరు. ఇప్పు డిక్కడ ముఖర్జీగారికి లిన్లిత్గోగారికి జరిగే సంభాషణల ఫలితంగా యేమో జరుగుననిన్ని పెద్ద ఆశపెట్టుకున్నవారు లేరు. ఇది ఒక ప్రారంభయత్నమనుకొనుచున్నారు.

హిందూ మహాసభా నాయకుడు ఆ వర్కింగు కమిటీ చేసిన తీర్మానాన్ని స్వయంగా వైస్రాయిగారి యెదుట పెట్టి మహాసభ ఉద్దేశములను వివరంగా తెలియజేయవలెననే ఆదుర్దాతో ఉన్నట్లు కనిపిస్తున్నది. కాని ప్రస్తుత సమయంలో యేమిన్నీ యెక్కువ జరుగబోయేది లేదని రాజకీయ వ్యాఖ్యాతల అభిప్రాయంగా ఉన్నది.

నాయకుల చర్చలు

న్యూఢిల్లికి వచ్చిన నాయకుల మధ్య దీర్ఘచర్చలు జరిగినవి. వారు హిందూమహాసభ సభ్యులవర్గము, రాష్ట్రములోని ప్రధానులు వైస్రాయి కౌన్సిలు భారతసభ్యులు, ముఖ్యంగా సికందరువర్గం, ముస్లింలీగు సభ్యులకు అంగీకారంగాఉండే విధానాన్ని ఒకదానిని సిద్ధంచేయవలెనని పనిచేయుచుండిరి. ఈ విధానానికి వచ్చేవారం చర్చలో కేంద్ర శాసనసభలు రెంటిలోను ప్రజానియుక్త సభ్యులు తమ అంగీకారమును తెలుపుకొంగ్రెసు నాయకులు విడుదల జేయవలసినదిగా ప్రభుత్వమును కోరవలెనను సూచనగాన్పించుచున్నది. రాజగోపాలాచారిగారి సహాయంతో యీక్రొత్తవిధానాన్ని ఆధారం చేసుకొని జిన్నాగారితో ముందు రాయబారాలు జరుపుటకున్ను, అన్ని పక్షములు ఒక ఆలోచనకు వచ్చుటకు దగినట్లు రౌండు టేబిలు సమావేశంలో పాల్గొనేటట్లు కాంగ్రెసు నాయకులను ఒప్పించేందుకున్ను పని చేయునట్లు గాన్పించును.

హిందూమహాసభా నాయకులు తమ ప్రయత్నాలు సెగ్గి ప్రభుత్వంవారు కొన్ని ప్రధానసూత్రాలను ఒప్పుకుంటే కేంద్రంలోను, రాష్ట్రాలలోను జాతీయప్రభుత్వాన్ని స్థాపించటానికి రాయబారాలను క్రొత్త మార్గంలో ప్రారంభించవచ్చుననుకొనుచున్నారు.

వైస్రాయి కార్యవర్గ సభ్యులయిండ్లపికెటింగు

15 విద్యార్థుల అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:—

వైస్రాయి కార్యవర్గసభ్యులయిండ్లను నేడు పికెటుచేసిన పలువిద్యార్థినులు అరెస్టు చేయబడిరి. నేడు కొత్తగా మరికొందరు కార్యవర్గ సభ్యులయిండ్లు పికెటింగు చేయబడెను. 10 మంది బాలికలు యిద్దరు బాలురు యీ కార్యములో పాల్గొనిరి. అరెస్టుచేసిన బాలురను బాలికలను ఢిల్లీ జిల్లాజైయిలులో నుంచియున్నారు.

మొత్తంమీద 13 బాలికలు యిద్దరు బాలురు అరెస్టు చేయబడినట్లు యునైటెడు ప్రెస్సు వార్త తెలుపుచున్నది.

(అ. ప్రె.)

కాంగ్రెసు ఉద్యమంపట్ల ప్రభుత్వ చర్యలు

విచారించుటకు న్యాయవాదసంఘపు కమిటీ

బొంబాయి, సెప్టెంబరు 8:—

కాంగ్రెసు ఉద్యమం సందర్భమున ఇటీవల బొంబాయిలో జరిగిన అల్లరుల విషయమై ప్రభుత్వం తీసుకొన్న చర్యలను విచారణచేసి రహస్యముగా నివేదించుటకు ఒకకమిటీని బొంబయి న్యాయవాద సంఘం నియమించిన దని తెలుస్తున్నది. కమిటీలో డి. యస్. బహదూర్జి మాజీ అడ్వకేటు జనరలు, యం. సి. సెతల్వాదు మాజీ అడ్వకేటుజనరలు, వి. యస్. తారాపూరేవాలా బొంబాయి మాజీజడ్జి, కే. యం. మున్షీ మాజీ మంత్రి గార్లు సభ్యులుగా నియమింపబడియున్నారు.

(అ. ప్రె.)

క్రొత్త రష్యనుసేనల రాక

స్టాలిన్‌గ్రాడురంగంలో ఆశాజనకమగు మార్పు

కాకసస్‌పర్వతములవద్ద చిత్రమగు విమానపోరాటము

మాస్కో, సెప్టెంబరు 8:—

కడచిన 24 గంటలలో స్టాలిన్‌గ్రాడు రంగంలో పరిస్థితులు రష్యనులకు కొంచెము అనుకూలముగా మారెను. స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున జర్మనులను తరిమివేయుటకు వలసినన్ని రష్యనుసేనలు క్రొత్తగా వచ్చినవి.

స్టాలిన్‌గ్రాడురంగం

విచీ, సెప్టెంబరు 8:—

స్టాలిన్‌గ్రాడు నగరమునకు రష్యాలో ఇతరచోట్లతో తంతివైర్లైసు సంబంధ మిప్పుడు తెగిపోయినట్లు విచీ రేడియో తెలుపుచున్నది.

రాయిటరు ప్రత్యేక విలేఖరి వృత్తాంతము:—

స్టాలిన్‌గ్రాడుకు పడమర

మాస్కో, సెప్టెంబరు 8:—

నగరమువంకకు తూర్పుగా సూటిగా కలాచ్‌వైపునుంచి వచ్చు జర్మను సేనలతో తీవ్రమగు సంఘర్షణ ప్రారంభమైనది. కలాచ్ ప్రదేశమున శత్రువు బలమైన రక్షణలు నిర్మించుకొనెను. రష్యనులు జర్మనుసేన యొక్క పార్శ్వభాగముల నటకాయించుచున్నారు. రెండు కాల్బలడివిజనులతోను 80 టాంకులతోను జర్మనులు విజృంభించి రష్యను సేనలను దూసుకొనిపోయిరి గాని తర్వాత రష్యనులు తమ బలము చూపి వారిని వెనుకకు మళ్లించిరి. కడచిన కొలదిదినములలో ఇచ్చట 8 వేలమంది జర్మనులు మరణించిరి.

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున

నగరమునకు దక్షిణమున మొదట విమానములనుపంపి రష్యనుసేనలపై బాంబులు గ్రుమ్మరించి తర్వాత శత్రుసేనలు టాంకులతో సహా ముందుకు రాజొచ్చెను. పోరాటము చాలా భీకరముగా నుండెను. శత్రువులసంఖ్య అధికముగా నుండుటవల్ల రష్యను లొకచోట వెనుకకుపోయిరి.

క్రొత్త రష్యనుసేనల రాక

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున క్రొత్త రష్యనుసేనలు వచ్చినవి. నగరమున కన్నివైపులను అంతులేని రష్యను శిరంగుల పంక్తులు కలవు. శత్రువు వచ్చుమార్గమును ఇవి మంటలతెరలతో కప్పివేయగలవు.

రష్యను ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 8:—

రష్యను ప్రకటనలో ఇట్లుకలదు:—

"నగరమునకు పడమర రష్యనులు మొదటి శత్రుదాడిని అవలీలగా భగ్నము గావించిరి. కాని క్రొత్తసేనలను తీసికొని వచ్చి విమాన సహాయముతో జర్మనులు మరల దాడి ప్రారంభించిరి. ఈతేప రష్యనులు కొంచెము వెనుకకుపోక తప్పినది కాదు.

దక్షిణమున మానేవల పార్శ్వములను భేదించు శత్రుప్రయత్నము మా తిరుగుదాడి వల్ల విఫలమైనది."

కాకసస రంగం

కాకసస పర్వతములవద్ద జరుగుచున్న విమానపోరాటము చాలా చిత్రముగానున్నది. శత్రుసేనలపైన బాంబులు వేయుటయేగాక రష్యను విమానములు వేరొక పనికికూడ పూనుకొనెను. పర్వతములమీద పెద్దబాంబులు వేసెను. ఆ బాంబు దెబ్బలకు పర్వతములరాళ్లు ఊడి జర్మనులు వచ్చు మార్గమున పడి వారి పురోగమనమును నిలువరించుచున్నవి. రష్యనువిమానములనెదుర్కొనుటకు జర్మనులు తమ క్రొత్తరకపు మెసరుస్మిటు 109 నంబరు ఫైటరువిమానములను తెప్పించి వాడవలసివచ్చుచున్నది.

కాకసస పడమటిభాగమున నవరాసిస్కువద్ద శత్రుటాంకులు అతిసాహసముతో పోరి, రష్యనుసేనలలో సందుచేసికొనెను. యుద్ధము అనుక్షణము తీవ్రతరమగుచున్నది.

కాకససుతూర్పుభాగమున గ్రాజ్నీమార్గమున మజ్దాక్ ప్రదేశములో పెరెక్ నదినిదాటి వచ్చిన శత్రుసేనతో తలపడి రష్యనులు రెండు శత్రు సైనికదళములను సంహరించిరి.

శత్రువుతాళజాలక కొంతదూరము వెనుకకు తగ్గెను.

బ్రియాన్స్కు రంగము

మాస్కోకు 200 మైళ్ల నైరృతిగానున్న రెండుకొండలు రష్యనుల హస్తగతమైనవి. తిరిగి వాటిని లాగికొను శత్రుప్రయత్నములు ఫలించలేదు. చాలామంది జర్మనుసైనికులు ఖైదీలుగా పట్టుబడిరి.

నవరాసిస్కువద్ద తీవ్రమగు శత్రుసమ్మర్దం

లండను, సెప్టెంబరు 9:—

నవరాసిస్కువద్ద రష్యను ప్రతిఘటనమును శత్రుసమ్మర్దమును చాలా తీవ్రముగా నున్నట్లు రష్యా రేడియో ఇట్లు ప్రకటించెను:—

"అకస్మికమగు దాడులవల్ల మానేవలు శత్రువును వేధించి విశేషనష్టము పాలుజేయుచున్నది. చాలసార్లు చేతులుమారిన ఒకస్థలం కొరకు మాడురోజుల క్రిందప్రారంభమైన భయంకరయుద్ధ మింకను విధివిరామము లేకుండ కొనసాగుచున్నది. మొదట శత్రువు మాతాకిడికిత్తట్టుకొనజాలెను. తర్వాత రష్యను నౌకాదళ సైనికులు విజృంభించి చాలా మంది శత్రుసైనికులను సైనికాధికారులను హతము చేసిరి. కాని జర్మనులు మరల క్రొత్తసేవలను తెచ్చి అటకాయించుటవల్ల ఇంకను యుద్ధము సాగుచున్నది."

అమెరికాలోని చైనా రాయబారి

చైనా మంత్రివర్గ సలహాదారుగా నియామకం

చుంకింగు, సెప్టెంబరు 8:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలో చైనా రాయబారిగా నున్న హుషీగారు రాజీనామా యిచ్చిరి. వారికి బదులు టోనిగా రాపదవికి నియమింపబడిరి. హుషీగారు చైనాకువచ్చి చైనా మంత్రివర్గమునకు సలహాదారులుగా పనిచేసెదరు.

చైనాయుద్ధము

చుంకింగు, సెప్టెంబరు 8:—

కిన్వావద్ద ఘోరయుద్ధము ఇంకను సాగుచున్నట్లు చైనీయులు ప్రకటించిరి.

రెండోరంగం

బ్రిటను-అమెరికా సమష్టి నిర్ణయం

గత జూలై మాసంలో జరిగిన లండనుసభ

వాషింగ్టను, సెప్టెంబరు 8:—

నిన్నటిదినం అమెరికా ప్రెసిడెంటు రూజువెల్టుగారు రహస్యంగా యమ అయిరోపా ఖండంలో రెండోరంగం ప్రారంభించు విషయమై ప్రస్తావించిరి. ఈ రెండోరంగం విషయమై గత జూలైమాసంలోనే బ్రిటిషు అధికారులున్ను అమెరికను అధికారులున్ను కలిసి సభచేసి కొన్ని నిర్ణయములు చేసియుండిరని నేడు అమెరికా ప్రభుత్వాధికారులు తెలియజేయుచున్నారు. అప్పుడు లండనులోజరిగిన ఆసభ 10దినములుజరిగెను. యుద్ధతంత్రము నంతను అప్పుడు సాంతంగా చర్చించిరి. ఆ సభలో బ్రిటిషుప్రధాని చర్చిలుకూడా ఉండెను. అప్పుడు ప్రెసిడెంటు రూజువెల్టుగారి కార్యదర్శి యగు హాప్కిన్సు యక్లీగారుకూడా లండనులో ఉండిరి. బ్రెండెను బ్రాకెనుగారితో మాట్లాడుటకు లండను వచ్చియుండిరి. ఆ సభకు అమెరికా ప్రభుత్వముతరఫున అమెరికాలోని మందుసామగ్రి ఉత్పత్తి బోర్డుయొక్క చెయిర్మను అగు హారీ హాప్కిన్సుగారున్ను, అమెరికా సైనిక శాఖాధికారి యగు బ్రిగేడీరు - జనరలు జార్జి మార్షలుగారున్ను అమెరికను నౌకాదళాధిపతి యగు ఎర్నెస్టు కింగుగారున్ను హాజరైరి. వీరు తిరిగి అమెరికాకు పోవునప్పుడు త్రోవలో అయిస్లాండునందు దిగి అచట అమెరికను నౌకాదళ విమానదళ సైనికదళ స్థావరములను పరిశీలించి వెళ్లిరి.

రెండోరంగం యీజిప్టు నుండి ప్రారంభమగును

వెండెలు విల్కీగారు వెల్లడించిన విషయములు

అంకారా, సెప్టెంబరు 8:—

అమెరికానుంచి ప్రెసిడెంటు రూజువెల్టుగారిచే తమరాయబారిగా పంపబడిన వెండెలు విల్కీగారు నేడు మంగళవారం టర్కీకి వచ్చిరి. టర్కీవిదేశాంగమంత్రి యగు మెనెమెనీయోగ్లుగారు వారికి స్వాగత మొసంగిరి. ఉభయులు రెండున్నర గంటలకాలం సంభాషించిరి. టర్కీ ప్రెసిడెంటగు ఇన్యూనూగారినికూడా కలిసికొని విల్కీగారు మాటలాడెదరు. రూజువెల్టుగారి సందేశమును ముఖతః వారికి విన్నవించెదరు.

నేడు పత్రికాప్రతినిధులతో మాటలాడుచు విల్కీగారు ఈక్రింది విషయములను తెలియజేసిరి. అయిరోపాఖండంలో హిట్లరుతో చేరిన రాజ్యాలకన్నింటికి ఖీకరమైన దండన జరుగనున్నది. బల్గేరియాకూడా దండింపబడును. టర్కీయెడలను, టర్కీయొక్క విదేశాంగ వ్యవహారపద్ధతులు యెడలను అమెరికాకు ఆదరణ, గౌరవముకలదు. ఈజిప్టులోని జర్మనుసేనాని యగు రామెలు నరకకూపములో చిక్కుకొని యున్నాడు యుద్ధాయుధ సాధనములను సమృద్ధిగా ఉత్పత్తిచేసి సప్లయిచేయుటవల్ల యీజిప్టులో శత్రువులబలము తొలుమాటైనదని గ్రహించుటకు తగినసూచనలు కలవు. అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వము వారు ఒకకోటి సైన్యమును సిద్ధపరచుటకు సంకల్పించియున్నది.

రెండోరంగం యీజిప్టునుండి ప్రారంభింపబడునని నేను తలచుచున్నాను.

వెండలవిల్కీ టర్కివచ్చుట

అంకారా, సెప్టెంబరు 8:—

అమెరికను ప్రముఖులగు వెండెల్ విల్కీగారు టర్కీవచ్చిరి. టర్కీ అధికారులును టర్కీలోని మిత్రమండలి రాయబారులును విమానాశ్రయమువద్ద వారికి స్వాగతమొసగిరి.

ఫ్రెంచికోస్తావై బ్రిటిషు విమానదాడి

లండను, సెప్టెంబరు 8:—

ఫ్రెంచికోస్తాలో నున్న లీహావ్రీ రేవుమీదను బెల్జియంలోని ఓస్టెండు రేవుమీదను నేడు మంగళవారం సాయంకాలం బ్రిటిషు విమానాలు దాడిచేసి బాంబులు వేసెను. శత్రువిమానాలతో పోరాటం జరిగెను. ఒక శత్రువిమానము ఇంగ్లండుకోస్తా వైపునకు త్రోసివేయబడెను. బ్రిటిష్ పోరాటవిమానాలు రెండు కన్పించుటలేదు.

అమెరికాలో విక్టరీ పన్ను

వాషింగ్టను, సెప్టెంబరు 8:—

సాలుకు 156 పౌనులు ఆదాయముకంటె మించిన ఆదాయం కలవారి కందరికిని నూటికి 5 వంతున విక్టరీ పన్ను విధించుటకు అమెరికా ప్రభుత్వపు ఖజానా వ్యవహారకమిటీ ఆమోదించెను.

ఈజిప్టు ప్రాముఖ్యం

స్మట్సు సేనాని హెచ్చరిక

దక్షిణాఫ్రికా నిశ్చయము

ప్రిటోరియా, సెప్టెంబరు 8:—

దక్షిణాఫ్రికా ప్రధాని జనరల్ స్మట్సుగారు ఇట్లుపన్యసించిరి:—

"మధ్యధరా సముద్రప్రాంతము యుద్ధములో చాలా ముఖ్యమైనది. ఇచ్చట ఈజిప్టు లిబియాలనుండి శత్రువును పట్టుదలతో తరిమివేయవలెను. లేనిచో మిత్రమండలివారి యావత్తు యుద్ధకార్యక్రమమునకు భంగము కలుగును.

చర్చిలుగారితో సంప్రదింపులు

ఈజిప్టులో ప్రతికూలముగానుండిన పరిస్థితులను యెదుర్కొనుటకు ఏమిచేయవలెనని బ్రిటిషు ప్రధానియగు చర్చిలుగారితో సంప్రతించితిని. అతిముఖ్యమగు నిర్ణయములకు వచ్చితిమి. అవి అమలుజరుగుచున్నవి. అందువల్ల ఫలిత మప్పుడేవి శదమైనది. పురోగమనప్రయత్నము విఫలమై శత్రువు తిరోగమనము సాగింపవలసివచ్చెను.

ఈజిప్టు రక్షణయు, మడగాస్కరు రక్షణయు దక్షిణాఫ్రికాకు ముఖ్యతమములగనుక మన సేనలు ప్రాణములొడ్డియైనను ఆ కార్యములను నిర్వహించితీరును."

మోర్సుబీవంకకు శత్రుపురోగమనము

(*)

న్యూగినీ యుద్ధవిశేషములు

మెల్బోర్న్, సెప్టెంబరు 8:—

న్యూగినీలో కొకోడా ప్రదేశములో జపానువారు కొంతముందుకువచ్చి ఆస్ట్రేలియనుసేనను మోర్సుబీవంకకు వెనుకకుసెట్టివేసిరి, అని మిత్రమండలి ప్రకటనలో కలదు. కొన్ని రోజులనుండి ఇచ్చట యుద్ధము సాగుచున్నది. జూలై నెలనుండి ఇంతవరకు వెయ్యిమందిని ఈచోట జపాను సైన్యము కోల్పోయెను.

మోర్సుబీపైన నిన్న 26 జపాను బాంబరు విమానములు ఫైటర్ల సహాయముతో వచ్చి విమానాశ్రయముపై బాంబులువేసెను. కాని ఒక శత్రువిమానము కూల్చబడినది.

సొలమన్‌దీవులు

సొలమన్‌దీవులలో గూడాల్‌కెనారులో అమెరికనులు నిర్మించినవిమానాశ్రయం చాలా ముఖ్యమైనదనుటకు, దానిని నాశనము చేయుటకు జపాను విమానములు పునఃపునః చేయుచున్న ప్రయత్నములే నిదర్శనము.

అమెరికను విమానముల ప్రతిఘటన మెంత హెచ్చుగా నున్నను కొంత జపాను సేన గూడాల్‌కనారులో కాలుపెట్టియుండును.

న్యూయార్కులో విమానదాడి హెచ్చరిక

న్యూయార్కు, సెప్టెంబరు 7:—

తెల్లవారుజామున న్యూయార్కు పట్టణముమీద ఒక శత్రువిమానము వచ్చినదనుకొని హెచ్చరిక ప్రయోగించిరి. తుదకది మిత్రవిమానమని తేలెను. 9 నిమిషముల తర్వాత భయము తీరినదని తెలుపు నినాదము వినబడెను.

ఎ. ఆర్. పి. స్టిరప్ పంపులు

(ప్రభుత్వమువే ఆమోదింపబడి, వెల నిర్ణయింపబడినవి.)

స్టాకులోనుంచి యివ్వబడును

హోసుతో సహా

రూ. 25 నిఖరం

మీ యింటికి తెచ్చి యివ్వబడును

ఇతర వివరములకు:—

సెల్వీన్ ట్రేడింగ్ కంపెనీ,

పోస్టుబాక్సు నెం. 707,

"గోపాల్ బాగ్" వాంటురోడ్, మద్రాసు.

లేక

ప్యారీ అండ్ కో., లిమిటెడ్,

డేరహౌస్.

పోస్టుబాక్సు నెం. 12, మద్రాసు.

టెండరు నోటీసు

గ్రావైటు రోడ్డు రోలర్లు కుగాను లోగడ పిలువబడిన టెండర్లు 17-9-1942 వరకు తీసికొనబడును. రోలర్లు పైజు 4 అడుగుల డయామీటరు 3 అడుగుల పొడవు ఇరుసులు ఒక్కొక్కటి 2½ అంగుళములు డయామీటరు, 2 అడుగుల పొడవు గలవి అమర్చబడవలెను. వివరములకు, దినువిభాగమునకు వ్రాయుడు.

ఎన్. టి. జ్ఞానప్రకాశం,
జిల్లాబోర్డు ఇంజినీయరు,
మహారాణీపేట పోస్టు,
విశాఖపట్టణము.

నోటీసులు

మదరాసు రైల్వే సి. ఐ. డి. డిప్యూటి ఇన్‌స్పెక్టరు జనరలు దొరవారిచే (1) చండ్రా రాజేశ్వరరావు (2) అన్నాప్రగడ కామేశ్వరరావు (3) మద్దుకూరి చంద్రశేఖరరావుగార్ల అరెస్టు నిమిత్తము 1940 డిసెంబరు నెలలో ప్రకటించబడిన రు. 100/-ల బహుమానములు, ఉద్దరాజు రామరాజు అరెస్టు నిమిత్తము 1941 మార్చి నెలలో ప్రకటించబడిన రు. 50/-ల బహుమానము మరియు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి అరెస్టు నిమిత్తము మదరాసు ప్రభుత్వముచే 1940 ఆగస్టు నెలలో ప్రకటించబడిన రు. 500/-ల బహుమానము, మొత్తము ఉపసంహరించుకొనబడినది.

గుత్తి డి॥ ము॥ కోర్టులో
O. P. 19/42

అర్జీదార్లు:—టి. పటాన్‌సాబు (2) టి. బాషాసాహెబ్‌సాబు (3) టి. ఖాజామొహిద్దీన్‌సాబు Minor by next friend T. Puran Saib (4) రసూల్‌బీ.

లేటు టి. బావాసాబుకు రాతగ్గ బాకీలకు అర్జీదార్లు Succession Certificate కు అర్జీ వుంచినారు. ఆక్షేపణ వున్నవారు 26-9-42 పైకోర్టులో హాజరు కావలెను.

గుత్తి, 7-9-42. } ఆర్. నంజుండరావు, డిటేమనరుస్లీడరు.

ఆర్షరసాయనశాల,
ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

ఫ్యాన్సీ లివర్ గడియారం రూ. 6/8/- స్విస్‌మేడ్, టైము సరిగా చూపును. 1 సం॥లు గ్యారంటీ ఫ్యాన్సీ లివర్ జేబుగడియారం రు 6/8/- మేలైనది రు 7/8/- క్రోమియంకేసు రిస్టువాచి రు. 9/- గోల్డెన్ రు10/- లేడీస్‌సైజు రు12/- రోల్డుగోల్డు రు 14/8/- రెక్టాంగులర్ రు15/8/- రోల్డు గోల్డు 4 జాయల్సు 10 సం॥ గ్యారంటీ రు 18/8/- మేలురకం రు 20/- పోస్టేజి అ. 10 లు అదనము, యే రెంటికైన ఆర్డరు యిచ్చినవారికి పోస్టేజి ఉచితము.
H. DAVID & CO, P.B. 11424, CALCUTTA.

కేరళ రోజ్ సోప్
అందమును చేకూర్చును

బిడ్డల లివర్ & స్పీన్ వ్యాధులకు
సుప్రసిద్ధ వైద్యులు, జమ్ము వెంకటరమణయ్యగారి 'లివర్ క్యూర్' నే సిఫారసు చేయుచున్నారు.
జమ్ము వెంకటరమణయ్యగారి
లివర్ క్యూర్
నకలు మందులను చూచి మోసపోకుడు
అందరి కెమిస్టుల వద్ద దొరకును;
లేనిచో క్రింది విలాసమునకు వ్రాయుడు.
జమ్ము వెంకటరమణయ్య & సన్సు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ శ్రావణ బ॥ అమా॥ 1942 సం॥ సెప్టెంబరు 10 గురువారం

సు॥ అమా రా 3-36 పూర్వ రా 2-1 వర్జ్యం ప 9-21 మొ 11-1 కు.

భాద్రపదమాసము

శు॥ ప్ర సెప్టెంబరు 11 శుక్రవారం

సు॥ ప్ర-సు రా 8-31 ఉ॥ రా 2-27 వర్జ్యం ఉ 9-17 మొ 10-55 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ సెప్టెంబరు 9 తేది
బుధవారము

త్వరలో రెండవ రంగం

గత రెండురోజులలోను, ప్రధానమగు రెండు మిత్రరాజ్య ప్రభుత్వముల నాయకులు, సంగ్రామపరిస్థితులను గురించి సింహావలోకన మొనర్చిరి. వారిలో ఒకరు, అమెరికా ప్రభుత్వాధ్యక్షుడగు రూజ్వెల్టు. రెండవవారు, బ్రిటిషు ప్రభుత్వ ప్రధాని యగు చర్చిలు. వీరి యుభయుల ప్రసంగములలోనూ, అనతి కాలములోనే అక్షరాజ్యముల శిథిలమొనర్చి, సంపూర్ణమగు విజయము సాధించగల మను దృఢవిశ్వాసము ప్రస్ఫుట మగుచున్నది. ఆ ప్రసంగములలో వెల్లడింపబడిన వివరములను గమనించినచో, ఇతరులుగూడ అట్టినిర్ణయమునకే వచ్చెద రనుటకు సందియము లేదు.

వీనిలో చర్చిలు ప్రధాని సోవియటు రష్యనునాయకుల కృతనిశ్చయమును గురించి తెలిపిన విషయములు, మిత్రదేశముల కన్నిటికిని మిక్కిలి ఉత్సాహమును గల్గించును. అక్షరాజ్యముల పరాజయము రష్యను ప్రతిఘటనపైననే చాలవరకు ఆధారపడియుండును. గత పదునాల్గు నెలలలోనూ రష్యనులు అక్షరాజ్యబలమునంతను ఇంచుమించు ఒంటరిగ ప్రతిఘటించవలసివచ్చినది. ఆ సందర్భమున, సైనికబలములందును ఇతరవిధములుగను గూడ రష్యనులు చాల నష్టములు ననుభవించియుండుట సహజము. దానికి దోడు—అమెరికా, బ్రిటిషు ప్రభుత్వములు ఇంతకాలమును రెండవరంగమును ప్రారంభింపజాలకపోవుట, రష్యను నాయకులందు— చర్చిలు ప్రధాని వెల్లడించినటుల — కొంత అసంతృప్తిని కల్గించినది. చర్చిలు ప్రధాని మాస్కోనగరమునకు జని సోవియటునాయకులతో స్వయముగ సంభాషించి, త్వరలో నీ విషయమున సహాయ మొనర్చెద మని నచ్చజెప్పుటవలన నాయసంతృప్తి చాలవరకు తొలగి సంపూర్ణ యగు విశ్వాస మేర్పడినది. ఇది చాల గొప్పవిషయము.

చర్చిలు ప్రధానియు, రూజ్వెల్టును గూడ త్వరలోనే జర్మనీకి ఐరోపాలో పడమటితీర ప్రాంతములలో కొత్తయుద్ధరంగములు ప్రారంభింపబడు నని స్పష్టముగ నిపుణ ప్రకటించిరి. అవి యెపుడు యెచట ప్రారంభ మగునను విషయము మాత్రము ప్రకటింపబడలేదు. అట్టి విషయములు సైనిక రహస్యములగుటచే, గుప్తముగ నుంచబడెను. కాని, ఇందుకు సన్నాహము లిదివరకే పూర్తి యగుచున్న వనియు, అనవసర మగు ఆలస్య ముండదనియు రూజ్‌వెల్టు నుడివియుండుటచే, త్వరలోనే ఐరోపాయందు శత్రు ఆక్రమిత దేశములపై మిత్రమండలి దండయాత్ర ప్రారంభింపబడునని భావింపవచ్చును. ఇందుకుగాను ఆంగ్లదేశమును అమెరికా ప్రభుత్వ మిదివరకే అపారమగు ఆయుధసామగ్రిని సేనలను కేంద్రీకరించియున్నది. రష్యాయందు స్టాలిన్‌గ్రాడు, కాకేససులను శత్రువులు ఆక్రమించుటకు పూర్వమే మిత్రరాజ్యములు ఆ దండయాత్రను సాగించి, రష్యాపై ఒత్తిడిని తగ్గించగలుగుచో, రష్యా కొసగిన వాగ్దానమును అమెరికా బ్రిటనులు నిలబెట్టుకొనగల్గును. రష్యా యందు సోవియటు సైనికబలము దుర్బలమైనపిదప ఐరోపాలో కొత్తరంగముల ప్రారంభించినను పూర్తియగు ప్రయోజనముం పడయుట కష్టము.

చర్చిలు దెలిపిన విషయములలో మరియొకటి గూడ, మిత్రజేతలకు సంతృప్తిని గల్గించును. సంగ్రామపు భవిష్యత్తు చాలవరకు సముద్రపోరాటములపైననే ఆధారపడి యుండును. మిత్రసేనలను, ఆయుధసామగ్రిని చేర్చేరుదరంగములకు చేర్చుకొనవలె ననినచో ముందు సముద్రమార్గముల సురక్షితమొనర్చుకొనవలెను. శత్రుజలాంతర్గాములవలన, మిత్రనౌకలకు గల్గుచున్న నష్ట మిటీవల అధికముగనే యున్నను వెనుకటికంటె, జూలై ఆగస్టుమాసములలో నౌకానష్టములు తగ్గినవి. మిత్ర యుద్ధనౌకలును విమానములును, ప్రతిదినమును హతంచుచున్న శత్రు జలాంతర్గాములసంఖ్య చాల హెచ్చినది. ఈ యభివృద్ధి ఇకముందు గూడ సాగుచో, కొత్త యుద్ధరంగముల ప్రారంభించుటకును, ఇపుడున్న రంగములలో శత్రువులపై ఒత్తిడి నధికమొనర్చుటకును గూడ నెంతయు తోడ్పడును. చర్చిలు ప్రధాని ఇపుడు స్టాలిను ప్రధానితో సంప్రదించి నిర్ణయించుకొనిన యుద్ధ కార్యక్రమము, త్వరలో కార్యరూపమును దాల్చి, విజయసాధక మగునని ఆశింపవలసియున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

సైజాం ప్రభుత్వాంతరపున మధ్యరాష్ట్రాలు-బీరారులకు ఏజంటు జనరల్ ముత్తా వెంకట సుబ్బారావుగారు అమరావతిలో మాట్లాడుతూ 'పూర్ణస్వరాజ్యమా? అధినివేశమా? అన్న వివాదం ముగిసిపోయిందనీ, తలుపుకు కొట్టిన ఇనపచీలలాగా అధినివేశ స్వాతంత్ర్యం ఏనాడో చివికి, శిథిలమై, జీర్ణించి పోయిందనీ' అన్నారు. జస్టిస్ వెంకట సుబ్బారావుగారు కాంగ్రెసువాది కారుగనుక కదా, మరేరాజకీయకక్షీకి గానీ చెందినవారు కారు. ఆదినుంచీ అధికార వాతావరణంలో పెరిగినవారు. అనేకసంవత్సరాలు హైకోర్టు న్యాయమూర్తిపదవి నలంకరించినవారు. భారతదేశంలో ప్రధానమైన ముస్లిం సంస్థానంలో ఉన్నతోద్యోగం చలాయిస్తున్నవారు. ఏవిధమైన అతివాద అభిప్రాయాలు గానీ అంటగట్టటానికి వీలులేనివారు. అందు చేత వీరాడినమాటలకు విలువుండితీరాలి.

* * *

'ఇండియన్ సోషల్ రిఫార్మర్' పత్రికలో టి. ఆర్. వి. యస్. అను సంక్షిప్త నామంతో (లిబరల్‌పక్ష నాయకులైన శ్రీ టి. ఆర్. వెంకటరామశాస్త్రిగారై యుండు రా?) ఒక వ్యాసకర్త సంపూర్ణ స్వాతంత్ర్యం-అధినివేశ స్వాతంత్ర్యం అనే సమస్యను చర్చిస్తూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యంకంటె అధినివేశ స్వాతంత్ర్యంవల్లనే ఎక్కువలాభించవచ్చునన్నారు. ఏవిధంగా లాభదాయకమౌ కూడా వివరిస్తూ భారతదేశం స్వతంత్రమై బ్రిటనుతో సంధిచేసుకున్నదానికంటె, అధినివేశమైనప్పుడే బ్రిటను భారతరక్షణను విధిగా నెంచి అందుకు ఎక్కువ తోడ్పడుతుందని సూచించారు.

* * *

టి. ఆర్. వి. యస్. గారి వ్యాసంలో వెల్లడించిన అభిప్రాయాలను పరిశీలించినట్లయితే కొందరు మిదవాదప్రముఖుల వలె వీరు బ్రిటిషు వ్యామోహం తొలంగుకోలేక అధినివేశాన్ని వాంఛిస్తున్నారని అనుకోటానికి అవకాశం ఎంతమాత్రం కనిపించదు.

పసిఫిక్కు యుద్ధమండలి

—(:)—

భారతదేశ ప్రతినిధులు

లండను చేరిరి

లండను, సెప్టెంబరు 8:—

పసిఫిక్కు యుద్ధమండలిలో భారతదేశ ప్రతినిధులుగా నియమింపబడిన సర్ రామస్వామి మొదలియారుగారున్నూ, నవనగరు మహారాజాయను జాంసాహెబుగారున్నూ నేడు ఇంగ్లాండుకు చేరిరి. నేడు మంగళవారం రాత్రి లండనుకు వారు నేరుగా నే ఇండియా కార్యాలయ సహాయ కార్యదర్శి యున్నూ, ఇండియా హైకమీషనరు అను సర్ అజీజుల్ హక్కుగారున్నూ తదితరులున్నూ వారికి స్వాగత మొసంగిరి.

ఒకటిరెండు దినములు విశ్రాంతి గైకొనిన పిమ్మట తమ దెప్పదలంచిన విషయములను చెప్పదనని జాంసాహెబుగారు అన్నారు. వీరొక పెద్ద జలవిమానంమీద ప్రయాణంచేసివచ్చిరి. సముద్రంమీద వీరి విమానం దిగినతోడనే వీరికి స్వాగత మొసంగుటకై ఒక మోటారులారీమీద ఇండియా కార్యాలయోద్యోగులు ఆ జలవిమానం వద్దకు వచ్చిరి.

జాంసాహెబుగారు మైక్రోఫోను ఎదుట హిందూస్తానీలో మాట్లాడిరి. ఇంగ్లాండుకు వీరు రావడం ఇది 24 వ పర్యాయం. సర్ రామస్వామిమొదల్యారుగారు రావడం ఇది 11వపర్యాయం.

వీరు ఢిల్లీనుండి కెయిరో మీదుగా ఇంగ్లాండువచ్చిరి. వీరు స్వేచ్ఛలుపైలుబండి మీద లండనుకు వెళ్లిరి. రామస్వామిమొదల్యారుగారు ఇండియాగవర్నమెంటు తరపునను, జాంసాహెబుగారు స్వదేశ సంస్థానముల తరపునను ప్రతినిధులుగా ఇండియా నుంచి పంపబడిరి.

జాంసాహెబుగారిట్లు చెప్పిరి:—సూయజ్‌కాల్వ వద్దను, యీజిప్టులోను గల బ్రిటిషుసేనలను నేను చూచితిని. అవి చాలా స్థైర్యోత్సాహములతోనున్నవి. ఆసేనలతో కలిసి కంటకములలో 4 రాత్రులు గడపితిని.

సర్ రామస్వామి మొదల్యారుగారిట్లు చెప్పిరి:—

ఇండియాలోని ఫ్యాక్టరీల వ్యవహారములను నేను నిర్వహించుచుంటిని. యుద్ధసంబంధమైన యుద్ధపరిశ్రమలు ఇంగ్లాండులో ఏవిధంగా జరుగుచున్నవో నేను చూడదలంచియున్నాను.

ధరల తగ్గింపుకు రూజువెల్టుకు అధికారములు

వాషింగ్టన్ సెప్టెంబరు 9:—

అమెరికాలో పంటసరకుల ధరలు హెచ్చుచున్నందున వాటిని తగ్గించి స్థిరప్రమాణంలో ఉంకుటకును, కార్మికుల వేతనములనుకూడా స్థిరప్రమాణములను నిర్ణయించుటకును రూజువెల్టుగారికి కొన్ని అధికారముల నొసంగుచు ఒక చట్టము గురువారం నాడు సెనెటుసభలో ప్రతిపాదింపబడును. అక్టోబరు 1 తేదీనాటికి యీ చట్టము ఆమోదింపబడి అమలులోనికి రావలెనని రూజువెల్టు కోరెను. కాని అప్పటికి అది జరుగునో లేదో చెప్పజాలమని సెనెటుసభలో సభ్యులు గ్రాసుగారు చెప్పిరి.

అనుకోటానికి వీలులేదు. భారతదేశ జేమాన్నే ప్రధానంగా యెంచి, మనఃపూర్వకమైన తమ విశ్వాసాన్ని ప్రకటించారనుకోటానికి సందేహించనక్కరలేదు. కాని, టి. ఆర్. వి. యస్. గారి వాదంలో ఒక్కటొల్లుకనిపిస్తూవుంది. భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యంకంటె అధినివేశస్వాతంత్ర్యమే ఎక్కువ లాభదాయకమైనట్లయితే, బ్రిటను ఇండియాకు అధినివేశస్వాతంత్ర్యం యివ్వటానికంటే సంపూర్ణ స్వాతంత్ర్యం యివ్వటానికి తక్కువ త్యాగం చెయ్యవలసి వుంటుందిగదా; ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం యివ్వటానికి బ్రిటను ఎందుకు యిష్టపడదు? సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని నిరాకరించి, అధినివేశ స్వాతంత్ర్యం యివ్వటానికే బ్రిటను సంసిద్ధత చూపుచున్నదంటే అధినివేశ స్వాతంత్ర్యం వల్ల భారతదేశానికి కలిగే లాభంకంటే భారతదేశంవల్ల బ్రిటను తనకు ఎక్కువ ప్రయోజనాన్ని ఆశిస్తున్నదని స్పష్టమేకదా!

* * *

పైగా, సంపూర్ణస్వాతంత్ర్యం వివిధదేశాల యొక్క పరస్పర సహాయానికి, ఐకమత్యతకూ ఏవిధంగానూ అడ్డురాదని మూడేండ్లుగా జరుగుతూవున్న మహాసంగ్రామమే విశదం చేసింది. రెండు స్వతంత్రదేశాలైన బ్రిటను, అమెరికాలు ఏకీభవించి, అన్యోన్యం సహాయం చేసుకోటంలేదా? అంతకంటే విచిత్రవిషయం, చాంగ్ కాయ్ షేక్ యిరువైయేండ్లుగా ఒకరిపొడ ఒకరికి గిట్టని బ్రిటను రష్యాలు రెండూ అక్షరాజ్యాల నెదుర్కోటానికి భాయి, భాయి అనుకోటంలేదా? అంతకంటెకూడా, ఏకభాషాసంబంధంగాని, ఏకఖండనివాససంబంధంగాని లేని బ్రిటను, చైనాలు రెండూ చేతులు చేసినులు కలపలేదా? కాబట్టి, భారతదేశానికైనా సంపూర్ణస్వాతంత్ర్యంకంటె అధినివేశస్వాతంత్ర్యం ఎక్కువ లాభకరమనుకోటానికి అవకాశం ఎంతమాత్రం కనిపించదు.

చర్చిలుప్రధాని యుద్ధసమీక్ష

రష్యాకు సహాయముజేయ స్థిరసంకల్పము

స్టాలిను ప్రశంస

ఈజిప్టు సేనాధిపత్యం మార్పు అపసర వివరణ

లండన్, సెప్టెంబరు 8:—

నాల్గువారముల సెలవుల యనంతరము పార్లమెంటు నేడు ఉదయము తిరిగి సమావేశమయ్యెను. యుద్ధస్థితిగతుల విషయమై ప్రధాని గావింపనున్న ఉపన్యాసము వినుటకై సభ కిటకిట లాడుచుండెను.

మాల్టాకు సప్లయిలు

ప్రధాని ఉపన్యసించుచు ఇట్లు చెప్పెను:-

ఇటీవల మనకాన్వాయి మాల్టా చేరుట వలన, ధైర్యముతో శత్రువులను నిలువరించుచున్న ద్వీపదుర్గమగు మాల్టాకు చాలనెలల వరకు సరిపోవుసరుకు లందినవి. మనవాకాదళమునకు కొంతనష్టము కలిగినుగాని, ఘనితములనుబట్టి చూచుచో ఈనష్టములు హెచ్చని చెప్పతీలులేదు.

డిసెంబరు

డీసెంబరు మనవారు గావించిన దాడి నాలు తీవ్రమైన దాడియని చెప్పదగును. యుద్ధము సాగుకొలది యిట్టి దాడులు విశేషముగా జరుగును. డీసెంబరు గొప్ప యుద్ధమునకు అత్యవసరమగు ఉపక్రమణికగ్రహణ మైయున్నది. మన రేవులలోనికి యుద్ధనావలు వచ్చుచు పోవుచున్న సంగతి శత్రువుకు నూతనగా తెలిసియేయున్నది. అమెరికా సైన్యములు క్రమముగా, శీఘ్రముగా వచ్చుచున్న సంగతి గూడ శత్రువు తెలిసియే యున్నారు. కాని మన మెప్పుడు, యెచ్చట దాడిచేతుమో శత్రువులకు తెలియదు. బ్రిటిషువారు, అమెరికావారు శత్రువులకీసంగతి తెలియనివ్వరాదు.

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియావారి క్రూయిజరు కాన్‌బరా నష్టమైయుండెను. ఈ నష్టమును పూడ్చుటకై ప్రావిన్సెరు అను క్రూయిజరు నిత్తుమని తెలిపియుంటిమి. ఈ సూచనను ఆస్ట్రేలియావారంగీకరించిరి.

సముద్రములో నష్టములు

సముద్రములో నష్టము లింకను చాల హెచ్చుగానే యున్నవి. కాని జూనుమాసములో కలిగిన నష్టములకంటె, జులై, ఆగస్టు, సెప్టెంబరు మొదటివారములో నష్టములు చాల తక్కువ. మునిగిపోయిన నావలకంటె యెక్కువ నావలు అమెరికా సం॥ రా॥ ములలో నిర్మింపబడుచున్నవి. జులై మాసాంతములోగా యుద్ధవిధానమును గూర్చియు, యుద్ధప్లానులను గూర్చియు బ్రిటెను, అమెరికా సం॥ రా॥ ల వారికి సంపూర్ణమగు ఏకీభావము కుదిరెను.

జర్మనీపై విమానదాడులు

గత సంవత్సరము జూన్ సెప్టెంబరు మొదటివారములమధ్య జర్మనీమీద వేసిన బాంబులకంటె యిబ్బడిబాంబులను ఈ సంవత్సరము జూన్ సెప్టెంబరు మొదటి వారములమధ్య జర్మనీమీద వేసితిమి.

ఈజిప్టు యుద్ధము అసంతృప్తికరముగా లేదు

ఈజిప్టులో సేనాధిపతులను మార్చి క్రొత్తవారిని నియమించుటవసరమని స్పష్టమైయుండెను. 8 వ సేనానాయకునిగా జనరల్ గోట్టుగారిని నియమించుటకు యుద్ధమంత్రి పర్గము నిర్ణయించుకొనుండెను. కాని అప్పుడాయన యుద్ధములో మరణించెను. జనరల్ ఎలెగ్జాండరు సర్వసేనాధిపతిగాను, జనరల్ మాంట్‌గొమరీ 8వ సేనఅధిపతిగాను, టాంకు నిపుణుడగు మాక్‌క్రెగారు స్టేఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గాను వున్నారు. వీరు మన అవసరములకు సరిపోయెదరు. మనలో నున్నవారిలో వీరు అత్యుత్తములు. జనరల్ ఆచిన్‌లెక్‌గారు సెలవడిగి వచ్చుకొనిరి. తరువాత ఆయనసహాయము మనకు లభించు నని ఆశించుచున్నాను. పూర్వముకంటె 8 వ సేన చాల బలీయముగా నున్నది. ఇటీవల ఈ సేనకు సహాయముగా చాల క్రొత్తసేనలను పంపుటచే ఈ సేన సంపూర్ణముగా క్రొత్తసేన యైనదని చెప్పవచ్చును. ఇంకా చాల నెలలవరకు మనము ఈజిప్టును రక్షింపగలమను నమ్మకముతో నున్నాము. గత వారము పోరాటము ఎంతమాత్రము అసంతృప్తిగా లేదు. నమ్మకముతో మనము క్రొత్త పరివర్తనలకై రుదురుచూడవచ్చును. అమెరికను ఫ్లయింగ్ ఫోర్ట్రెసు విమానములు క్రొత్తప్రదేశములలో శత్రువుపై దాడి గావించి క్రొత్తరంగముల నేర్పరచుచున్నవి.

మాస్కో సంభాషణలు

మాస్కోలో నేనును, హారిమెన్ గారును స్టాలిన్ మాలటావగారలతో నన్ని విషయములను నిష్కపటముగా చర్చించితిమి. ఎన్ని నష్టములైనను తెల్కజేయక, సాధ్యమైనంత త్వరలో రష్యావారి సహాయార్థము జెట్టులయే మన స్థిరసంకల్పమని రష్యా నాయకులకు మేము నమ్మకము కలిగించితిమి. హిట్లరిజమును నాశముచేయుటకు కట్టకడపటివరకు పోరుటయే రష్యావారి స్థిరసంకల్ప మని మాస్కోపర్యటనమువలన నాకు స్పష్టమైనది.

స్టాలిన్ ప్రశంస

యుద్ధనిర్వహణమునం దత్యంత నిపుణుడగు స్టాలిను యిప్పుడు రష్యా నాయకుడుగా నుండుట గొప్ప అదృష్టము. ఈ సంక్షోభ సమయమునకు తగిన నాయకుడు స్టాలిను. మహాధైర్యము, సంకల్పబలము స్టాలినుకు కలవు. మనస్సులో ననుకొనునదానిని ఆయన నిష్కపటముగా చెప్పివేయును. మహానాయకుని కవసరమగు హాస్యరసము ఆయనకు మెండుగా కలదు. ఆయన శుశ్రూషబుద్ధియనియు, శ్రమ లేమియు లేని వాడని కూడ నాకు తెలియవచ్చెను. ఈ యుద్ధములో మనము వారితో కలసి పాలుగా విశ్వాసముతో పోరాడెదమని నేను ఆయనకు నచ్చజెప్పితిని. హిట్లరిజము పూర్తిగా నాశమగువరకు పోరాడు వృథా సంకల్పము రష్యా కుండు టవసరమనియు, మాటలచేగాక, చేతలతో ఈ పనిని వారు నిర్వహింపవలెననియు నేను ఆయనకు చెప్పితిని. రష్యావారు శాంతికాములైనను, తమ దేశములో నాజీలు చేసిన అకార్యములవల్ల వారికి కోపావేశము కలిగి, వారి స్వభావమే మారిపోయెనని స్టాలిను గారు నాతో చెప్పిరి.

నేరస్థులకు తగినదండన

ముందుతరములవారికి నీతి గరపుటకు గాను, ఇప్పుడు అనేక దుర్మార్గములు చేయుచున్న నాజీలు తాము అత్యాచారములు చేయు దేశముల న్యాయస్థానముల యెదుట జవాబుదారిగా నుండవలసివచ్చునని ప్రెసిడెంటు రూజువెల్టు గావించిన హెచ్చరికను బ్రిటిషు ప్రభుత్వమువారుగూడ నామోదించుచున్నారని యింటూలకముగా తెలియజేయుచున్నాను. ఐరోపా స్వతంత్రమగు సమయము వచ్చినపుడు [శుభ సమయము తప్పక వచ్చును.] అనేక దుర్మార్గములు చేయుచున్నవారికి తగినదండన లభించును. అని చెప్పి చర్చిలుగారు ముగించిరి.

సభ ఖాళీయగుట - అపూర్వదృశ్యము

ప్రధాని యుద్ధసమీక్ష సమాప్తము కాగానే సభ ఖాళీయయ్యెను. చర్చిలుగారు పుటకు ఆరడజను సభ్యులుగూడ లేకపోయిరి. సభకు కోరుము (చర్చిలుగారు పుటకు అవసరమగు సంఖ్య 40) లేదని ఒక సభ్యుడు చెప్పగా, సభ్యుల సంఖ్యను లెక్కింపవలెనని అధ్యక్షుడు ఉత్తరువు చేసెను. అప్పుడు సభ్యులు తిరిగివచ్చిరి. కాని, తరువాత ఉపన్యాసకుడు ముగింపగానే వారు వెళ్లిపోయిరి. ఈవిధముగా చర్చిలుతరువాత ముగ్గురు సభ్యులు ఉపన్యసించిన మీదట, రెండురోజులు జరగవలసిన చర్చ నేడే, కడుశీఘ్రముగా సమాప్తమయ్యెను. చర్చిలుగారి ఉపన్యాస మధ్యమునసే వెళ్లిపోయినవారిని, ప్రతిపక్ష నాయకుని ఉపన్యాసము వినకుండ వెళ్లిపోయినవారిని సభానాయకుడు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు మందలించిరి. ఈ స్థితిగతులలో ఖజానా ఖాతా మంత్రి రాబోవు సమావేశములో ఆర్థిక స్థితిగతుల విషయమై ప్రకటన గావించునని ఆయన చెప్పెను.

చర్చిలుకు విజయము

రెండురోజులు జరుగవలసిన చర్చ నేడే సమాప్తమగుట చర్చిలుగారికి గొప్ప విజయమనియు, చర్చిలుగారు చెప్పినదానికి కలుపదగినది మరెద్దియు లేదనియు ప్రభుత్వపక్షం వారు తలచుచున్నారని రాయిటరు పార్లమెంటరీ విలేఖరి తెలుపుచున్నాడు.

కెంటుప్రభువు మరణమునకు సంతాపము

ప్రశ్నోత్తరముల యనంతరము సభవారు కెంటుప్రభువు నిర్యాణమునకై తమ సంతాపము తెలిపిరి. ఇందు విషయమై చర్చిలుగావించిన ప్రతిపాదనమును లేబర్, లిబరల్ పార్టీలవారు సమర్థించిరి.

కాంగ్రెసు నిర్బంధితుల సంఖ్య

మదరాసు, సెప్టెంబరు 9:—

జెయిళ్లలో నిర్బంధమున నుంచబడియున్న కాంగ్రెసువారుల మొత్తం సంఖ్య యిప్పటివరకు 171 అయియున్నది.

ఈజిప్టు యుద్ధము

—(:)—

గస్తీదళములమధ్య పోరాటం

ఉభయసేన లుపయోగించిన క్రొత్త ఆయుధములు

నేడు జలుపడిన బ్రిటిషుప్రకటనలో ఇట్లు కలదు:—

"6 వ తేది రాత్రి అలామీన్ ప్రాంత ఉత్తరభాగమునను మధ్యభాగమునను గస్తీ సైనికదళములు తలపడినవి. అంతకంటె ఎన్నత్గ పోరాటము జరుగలేదు. దక్షిణభాగము నుండి క్రొత్తవార్తలు రాలేదు.

బ్రిటిషు ఫైటరువిమానములు యుద్ధరంగముపైన ఎక్కువగా విజృంభించి ఆరు శత్రువిమానములను కూల్చెను. నాలుగు బ్రిటిషు విమానములు మాత్రము కూలెను. నిన్నరాత్రి అలెగ్జాండ్రియా ప్రదేశముపై దాడి గావించిన శత్రు బాంబరు విమానములలో మూడు నాశనమైనవి.

బ్రిటిషు అమెరికను బాంబరులు మధ్యధరాసముద్రములో శత్రునావలపై బాంబులువేసి ఒకదానిని ముంచివేసెను. ఇంకొకదాని సమీపమున బాంబువేసి పడెను."

ఆగస్టు 31 వ తేదినుండి ముందుకుపచ్చులకు యత్నించిన జర్మనుసేనలపై బ్రిటిషు విమానములు ఇంతవరకు సుమారు 289 సార్లు దాడి సాగించినవి. ఆరు రాత్రులలో మొత్తం 10 లక్షల పౌనుల బరువుగల బాంబులను పడవేసెను.

క్రొత్త ఆయుధములు

ఆరుపౌండ్ల బరువుగల గుండ్లను ప్రయోగించు ఫిరంగులను బ్రిటిషువారు ప్రయోగించి శత్రుటాంకులను ఊచమట్టగా నాశనము చేసిరి. వెయ్యిగజముల దూరమునుండి ప్రయోగించినను ఈఫిరంగిగుండ్లు టాంకుశకటమును దూసుకొనిపోగలవు. జర్మను తిరోగమనమునకు ఇవే ముఖ్యకారణము. టాంకు విధ్వంసక కార్యములను ఈ రకపు ఫిరంగులు దూచుకొనుటవల్ల 25 పౌండ్ల బరువుగల గుండ్లు ప్రేల్చు పెద్దఫిరంగులు ఇతర శత్రుశకటములను నాశనము చేయుపనిని నిర్వహించి జర్మనులు అడుగు ముందుకు వేయకుండ నిలవరించెనై.

శత్రువు మార్క్ 3, మార్క్ 4 నంబరుగల టాంకులపైన భద్రతకొరకు మధ్యల నొక ఉక్కుకవచము వదులుగా బిగించి యుద్ధరంగమునకు ఇటీవలపంపెను. గుండు తగిలినచో ఈ పైకవచ మూడిపోవునుగాని టాంకు భద్రముగా నుండునని జర్మనులు తలచిరి గాని బ్రిటిషువారి ఫిరంగి గుండ్లు కవచమును టాంకు శకటమును రెండిటిని గూడా ఛేదింప గలిగినవి. తమ టాంకులకు జర్మనులు ఏబడి, డెబ్బది మిలిమిటర్ల ముఖరంధ్రములను పెద్ద గొట్టములను గల ఫిరంగులను అమర్చిరి. కాని ఏమిచేసినను అపజయము తప్పలేదు.

ఏ. ఎస్. కె. అయ్యంగారిని రిమాండులో నుంచుట

మదరాసు, సెప్టెంబరు 9:—

ఆక్షేపణీయ ప్రసంగా లాసగిన నేరారోపణకై నిన్నరాత్రి అరెస్టుచేయబడిన శ్రీ ఏ. ఎస్. కె. అయ్యంగారును పోలీసులు నేడు చెన్నరాజధాని ప్రధాన మేజిస్ట్రేటు ఎదుట హాజరు చేసిరి.

మేజిస్ట్రేటు ఆతనిని ప్రత్యేకసౌకర్యాలతో రిమాండులో నుంచుతూ ఉత్తరువు చేసెను.

పచ్చయప్ప కళాశాల విద్యార్థి అరెస్టు

మదరాసు, సెప్టెంబరు 9:—

పచ్చయప్పకాలేజి 1 వ తరగతి విద్యార్థి శ్రీ ఆర్. రాఘవన్ అనువరదు విద్యుచ్ఛక్తి తీగలుబండి గొలుసును లాగెనను నేరమునకై నిన్న అరెస్టు చేయబడెను.

పచ్చయప్పకాలేజి విద్యార్థులు సమ్మె మానుటకు నిశ్చయించి యిప్పుడు తరగతులకు హాజరగుచున్నారు. ఇదే ప్రకారం అన్ని కాలేజీలు యథాక్రమంగా పనిచేస్తున్నవి. లయోలా విద్యార్థులకు కొరడాదెబ్బల శిక్షలు విధించినందుకు జనసమ్మతి తెలుపుటకు ఒక రోజు సమ్మె చేసిన ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు నిన్నటినుండి తరగతులకు హాజరగుచున్నారు. పటరినరీ కాలేజి, గవర్నమెంటు ఆర్టు సర్కాలు మామూలుగా పనిచేస్తున్నవి.

పూనాలో అరెస్టులు సోడాలు

పూనా, సెప్టెంబరు 9:—

పూనాలో కాంగ్రెసు వర్కరులైన శ్రీమతులు దుర్గాబాయిజోస, లక్ష్మీబాయి జెద్యగార్లను నేడు పోలీసువారు అరెస్టు చేశారు. లక్ష్మీబాయిగారివద్ద కొన్ని నిషిద్ధ గ్రంథములు గోరికాయి. నిన్న పార్వతీబుట్టి వద్ద పుత్సవములో ఒకడు నిషిద్ధ కరపత్రములను పంచిపెడుతూవుంటే వానిని అరెస్టు చేశారు. మూడుచోట్ల సోడాలు జరిగాయి కాని నిషిద్ధములైన చోట దొరకలేదని తెలిసింది. (అ. ప్రె.)

ఉత్తరహిందూస్థానం పరిస్థితులు

బొంబాయి రాష్ట్రంలో సౌమ్యస్థితి

సోషలిస్టు నాయకులకు నోటీసులు

బొంబాయి, సెప్టెంబరు 8:—

బొంబాయి రాష్ట్రమంతంటా నేడు పరిస్థితులు శాంతంగా నుండెనని పత్రికా ప్రకటన తెలుపుచున్నది.

బెల్గాంజిల్లాలో బెయిల్పాడ్ వద్ద బెయిలు సాంగాన్ రోడులో సెప్టెంబరు 7 వ తేదీ రాత్రి విధ్వంసకులని సందేహింపబడిన ఒక జట్టును పోలీసులు యెదుర్కొనిరి. వారిపై కొన్నిసుండ్లు ప్రేల్చబడెను. బహుశా ప్రాణాపాయం కలుగనట్లు దోచుచున్నది.

దుర్దుంకర్లు లాంటి సాధారణమైన కర్రలు మున్నగు పొట్లాటకు ఉపకరించే సాధనాలను సెప్టెంబరు 8 నుండి 15 రోజుల వరకు ఎవరు వెంటతీసుకొని పోకూడదని బొంబాయి పోలీసుకమిషనరు నిషేధపు టుత్తరువును జారీచేసియున్నాడు.

అచ్యుత్ పట్వర్ధన్ గారికి నోటీసు

పూనా, సెప్టెంబరు 6:—

వెనుక కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యుడుగా నుండిన శ్రీ అచ్యుత్ పట్వర్ధన్ గారు, అహ్మద్‌నగరు మేజస్ట్రేటుఎదుట ఒకనెలలోగా హాజరు కావలసినట్లు వారిపై యొక నోటీసు జారీచేయబడినదని యిక్కడ అందిన సమాచారంవల్ల తెలిసెను. దేశరక్షణ చట్టం క్రింద యీ నోటీసు జారీచేయబడెను. ఆ నోటీసును పోలీసులు అచ్యుత్ పట్వర్ధన్ గారి సోదరుడగు పి. హెచ్. పట్వర్ధన్ గారి యింటికి అంటించిరి. పట్వర్ధన్ గారి సోదరుడు పి. హెచ్. పట్వర్ధన్ గారు ప్రస్తుతం ఎర్రవాడ జెయిలులో శిక్షనుఅనుభవిస్తున్నారు.

ఒకనెలలోగా తమ తమ స్థలాలకు సమీపంలోనుండే మేజస్ట్రేటులఎదుట హాజరు కావలసినట్లు యిటువంటి నోటీసులే శ్రీ వి. యస్. నాయక్, యం. యల్. ఏ. శ్రీ వి. సి. పవార్ గార్లకు యింకా నాశిక్ జిల్లా వారగు పలువురు కాంగ్రెసు వాదులకుకూడా జారీచేయబడెను.

విద్యార్థులకేసు విచారణ

పూనా, సెప్టెంబరు 8:—

నిర్బంధమున నుంచబడిన మరికొందరు విద్యార్థులకేసు విచారణ యీవాళ జరిగెను. క్షమాపణలేఖిపి సత్ప్రవర్తనకు పూచీనొసగిన మరి ముగ్గురు విద్యార్థులు విడుదలచేయబడిరి.

బెంగాలు

ట్రాముబండ్లను చెడగొట్టు ప్రయత్నం

కలకత్తా, సెప్టెంబరు 8:—

ట్రాముబండ్ల రాకపోకలను ఆటంకపరుచుటకు యింకా యత్నములు సాగుచున్నవి.

నేటి మధ్యాహ్నం కారన్‌వాలిస్ వీధిలో నొక ట్రాముబండి తగులబెట్టబడెను. బీడన్ వీధి, చిబ్బూరు రోడులు కలిసేచోట మరొక ట్రాముబండి చెడగొట్టబడెను.

కళాశాలలు, పాఠశాలలు పనిచేస్తున్నవి. కాని విద్యార్థులు అతి కొద్దిమందే హాజరగుచున్నారు.

ఈవాళ పోలీసులచే 6 మందికిపైగా దేశరక్షణనిబంధనలక్రింద అరెస్టుచేయబడిరి.

ఆదివారంనాడు టాలీగంజ్, అప్పర్ సర్క్యులరు రోడు, అప్పరుచిట్పూరు రోడులందు మూడు ట్రాముబండ్లకు నిప్పుపెట్టబడెను. ఎక్కువసష్టకలుగకముందే ఫైర్ బ్రిగేడువారు మంటలను ఆర్పివేసిరి. టూరిగంజ్ సంఘటనం సందర్భమున పోలీసులు యిద్దరిని అరెస్టుచేసిరి.

కలకత్తా కార్పొరేషను సభ వాయిదావేయబడుట

కార్పొరేషను సభ్యుల నిర్దరిని అరెస్టు చేసినందుకు అసమ్మతి తెలుపుతూ కలకత్తా కార్పొరేషనువారి ప్రత్యేక సభలో తీర్మానంగావించి సభ వాయిదా వేసిరి.

ఈవాళ జరిగిన అల్లరులలో ఉత్తర కలకత్తాయందు అహింటోలా తపాలాఫీసు రికార్డులు కొంతవరకు తగులబెట్టబడెను.

అనేకమంది యువకులు హౌరా సివిలు క్రిమినలు కోర్టులను పికటింగు చేయుటకు సమావేశమైరి. కాని వారిని పోలీసులు చెదరగొట్టి యిద్దరిని అరెస్టుచేసిరి.

సామదాయిక జరిమానా

బీర్భూమ్ జిల్లా బోల్పూరు, దుర్గాపూరు ప్రాంతాలపై రూ 10000 సామదాయిక జరిమానా విధించినట్లు యీవాళ వెలువడిన పత్రికాప్రకటన తెలుపుచున్నది.

అసెంబ్లీసభ్యునికి శిక్ష

కోమిల్లా, సెప్టెంబరు 7:—

కాంగ్రెసు అసెంబ్లీ సభ్యుడు శ్రీ ధీరేంద్రనాథ్ దత్తాగారికి 8 నెలల కఠినశిక్ష, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి డా॥ యస్. బోసుగారికి 1 సం॥ కఠినశిక్ష వేశ నిబంధనల క్రింద విధింపబడెను.

హెమ్లా పురపాలకసంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ యస్. రాయిగారికి 6 నెలల కఠినశిక్షవిధింపబడెను.

రాజపాయిలో కొన్నిబట్టలు, బియ్యము అంగట్లు లూటీచేయబడెను. 4 గురు యువకులు అరెస్టుచేయబడిరి.

అసాము

సిల్హెటు పోలీసు సోదాలు

సిల్హెటు, సెప్టెంబరు 7:—

సిల్హెటులో నిన్న ఉదయం పోలీసులు కొన్నియిండ్లను సోదాచేసి ఆగస్టు 31 వ తేదీ అల్లరుల నిమిత్తం యిద్దరిని అరెస్టుచేసిరి. జగన్నాథపూరులో మరొకరు అరెస్టుచేయబడెను.

మధ్యరాష్ట్రం

కర్ఫ్యూ ఉత్తరువు రద్దు

వర్ధా, సెప్టెంబరు 8:—

వర్ధా డివిజనులోని ఆర్వీలందు కర్ఫ్యూ ఉత్తరువు రద్దుచేయబడెను. కాని 144 సెక్షను ఉత్తరువు యింకా అమలులో నున్నది.

అట్టిలో పోలీసుల హత్యకేసు దర్యాప్తు పూర్తి అయినదని తెలుస్తున్నది. ఇప్పటికి యీ సందర్భమున 161 మంది అరెస్టు గావింపబడియున్నారు. విచారణ సెప్టెంబరు మూడోవారంలో ప్రారంభమగును.

జబ్బల్పూరులో లాఠీఛార్జి

నాగపూరు, సెప్టెంబరు 8:—

ఒక పత్రికాప్రకటన యిట్లు తెలుపుచున్నది.

ఆదివారం సెప్టెంబరు 6 వ తేదీని రెండు సంఘటనలు జరిగెను. జబ్బల్పూరులో 144 సెక్షను ఉత్తరువుకు వ్యతిరేకంగా ఒక జరుప యత్నం జరిగెను. జనసమూహమును చెదరగొట్టుటకు పోలీసు మొదట లాఠీఛార్జి చేసిరి. తరువాత తుపాకులు ప్రేల్చిరి. ఇద్దరికి గాయాలు తగిలెను.

సాగర్‌లో అదే సాయంత్రం జనసమూహము తంతి తెలిగ్రాము తీగలను తెంపివేసి నగర తపాలాఫీసు వస్తువులకు నిప్పుపెట్టెను. కొద్దిసేపటిలో నుండగింపుకు పోలీసులు చెదరగొట్టిరి.

ముత్తంబీరు రూ 2,90000 లకు సామునాయిక జరిమానాలు నాగపూరు, వర్ధా, ఛాందా, అమరావతి, అకోలా, భాండారా బాలాఘాట్ జిల్లాలపై విధింపబడెను.

నాగపూరులో కళాశాలలు పాఠశాలలకు హాజరగుచున్న విద్యార్థులసంఖ్య ఎక్కువగ చున్నది. నాగపూరునుండి సైన్యముఉప సంహరింపబడెను.

అలహాబాదులో కర్ఫ్యూఉత్తరువురద్దు

అలహాబాదు, సెప్టెంబరు 8:—

అలహాబాదులో కర్ఫ్యూ ఉత్తరువు రద్దు చేయబడెను. (అ. ప్రె.)

పంజాబు:

కరపత్రాలు పంచినందుకు శిక్షలు

లాహోరు, సెప్టెంబరు 8:—

కాంగ్రెసు కరపత్రాలను పంచిన నేరమునకై 5 మందికి నగర మేజస్ట్రేటు చెరీ రూ 125 జరిమానాలను ప్రత్యేమ్నాయంగా ఒకవారం నుండి 6 వారాలవరకు శిక్షలను యీవాళ విధించెను. ఇద్దరు ముద్దాయిలు అపరాధ మొత్తాలను చెల్లించిరి. తతిమ్మా ముగ్గురు జెయిలుకు పంపబడిరి.

మేజస్ట్రేటుకే కరపత్రం పంచిన పరమానంద్ అను 70 యేండ్ల వ్యక్తికి 6 వారాల కఠినశిక్ష విధింపబడెను.

అకాలివర్కరుకు శిక్ష

కాంగ్రెసువాదియొక్క అంగడిని ఒకదానిని నిన్న సాయంత్రం పోలీసులు సోదాచేసి కొన్ని ఉరుదూప్రకటనలను తీసుకొని పోయి తరువాత అతనిని అరెస్టుచేసిరి.

ఆక్షేపణీయమైన కాంగ్రెసు నినాదాలు గావించిన నేరమునకై ఒక అకాలీకి రెండేండ్ల కఠినశిక్ష రూ 100 జరిమానాప్రత్యామ్నాయంగా మరి 6 నెలల శిక్షను నగర మేజస్ట్రేటు యీవాళ విధించెను.

ప్రముఖ కాంగ్రెసువాది అరెస్టు

లాహోరు, సెప్టెంబరు 8:—

ఢిల్లీయొక్క ప్రముఖ కాంగ్రెసు వాది రఘునందన్ శరణ్ గారిని పోలీసులు నిన్న రాత్రి అతనిమామగారగు శ్రీ రైజాడాహన్సరాజ్ యం. యల్. ఏ. గారి యింటిలో అరెస్టుచేసిరి.

బీహారులో పరిస్థితి

పాట్నా, సెప్టెంబరు 8:—

బీహారులో నిన్నరాత్రి యీ క్రింది ప్రకటన గావింపబడెను.

మరి ఎక్కడను అల్లరులు జరిగినట్లు వార్తలు అందలేదు.

భాగల్పూరులో స్కూలు కాలేజీలు తెరువబడెను. వాటికి హాజరగు విద్యార్థుల సంఖ్య హెచ్చుచున్నది. పాట్నాలో కళాశాలలు పూజా సెలవుల తరువాత వరకు మూసియుంచుటకు యూనివర్సిటీఅధికారులు ప్రభుత్వంతో ఆలోచించి నిశ్చయించిరి.

ఆగస్టు 25వ తేదీని పూర్ణియాజిల్లాలో రాపాలి తాణాలో జరిగిన సంఘటనవిషయమై మరికొన్ని వివరాలు యిపుడు అందెను. ఒక ప్రముఖ కాంగ్రెసువాది ప్రోత్సాహంమీద సుమారు 10 వేల మందిగల గుంపు ఆ పోలీసు స్టేషనును ముట్టడించిరి. అక్కడనుండిన యిద్దరు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ఒక అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు 7 గురు బంట్రోతులు తమకు సాధ్యమైనంతవరకు స్టేషనును రక్షించుకొనుటకు యత్నపడిరి. కాని కొంత సేపటికి యిది సాధ్యపడలేదు. ఈ సంఘర్షణలో సబ్‌ఇన్‌స్పెక్టరు మహేశ్వరనాథ్ యిద్దరు పోలీసు బంట్రోతులు పోరుగా నిలిపోయిరి. అపుడు జనసమూహముచారిని పట్టుకొని కిరసను నూనెవేసి వారినికాల్చిరి. మరొక సబ్‌ఇన్‌స్పెక్టరు తతిమ్మా బంట్రోతులు తిరిగి సహాయ్యం వచ్చేవరకు పోరాడిరి. ఈ సంఘర్షణలో హతులైన ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం ధన సహాయ్యము చేయనెంచియున్నది.

వారపత్రికకు నోటీసు

బొంబాయి, సెప్టెంబరు 8:—

మాన్ అను మరాటి వారపత్రిక ప్రచురణ ఆపివేయవలెనని ఆ పత్రిక సంపాదకుడగు శ్రీ డి. పి. భగవత్ గారికి బొంబాయి ప్రభుత్వము నోటీసు యిచ్చియున్నది.

సెప్టెంబరు 2 వ తేదీని కాంగ్రెసు ఉద్యమమును బలపరుస్తూ పత్రికలో ప్రచురణమైన వ్యాసమునకై యీ చర్య గైకొనబడెనని తెలుస్తున్నది. పోలీసులు ముద్రణాలయమును సోదాచేసి, సెప్టెంబరు 2 వ తేదీ ప్రతులను పట్టుకొనిపోయిరి.

పూనాసంపాదకుని అరెస్టు

పూనా, సెప్టెంబరు 8:—

జంకరు అను మరాటి వారపత్రిక సంపాదకుడు శ్రీ పి. ఆర్. ఛిడేగారిని దేశరక్షణ నిబంధనలక్రింద నిన్నరాత్రి పోలీసులు అరెస్టు చేసి యర్రవాడజెయిలుకు తీసుకొనిపోయిరి. (అ. ప్రె.)

మద్రాసు కార్పొరేషను

కరవు బత్యాల వృద్ధి

మదరాసు, సెప్టెంబరు 9:—

మదరాసు కార్పొరేషను నేడు సమావేశమయినప్పుడు కాంగ్రెసుపార్టీ సభ్యులు రాసంగున కేవలం కోరంసంఖ్యతో హాజరగెను.

కార్పొరేషను అధికారులకు పనివారికి యిచ్చినట్లు కరవుభత్యం యిదివర కిచ్చినదు. 2 కాక మరో రూ. 3/- యిచ్చుటకు నిశ్చయించి యిందుకను రూ 1 లక్ష 57 వేలు ప్రభుత్వంవారు పది సంవత్సరాల వడ్డీపై తీర్చుకొను పద్ధతిని వడ్డీలేని ఋణమివ్వాలని కోరుచు హామీదుఖానుగారు నొక తీర్మానం ప్రతిపాదించిరి. వచ్చేడేడు బడ్జెట్టులో సూచింపబడు ఆస్తిపన్ను వృద్ధినుండి ఈ ఋణము తీర్చాలని తీర్మానమందు సూచింపబడెను. తొండలింగం మదల్యారు గాయను, గోపతి నారాయణస్వామినెట్టిగారును తీర్మానమును బలపరచుచు, ఆస్తి పన్నులను వృద్ధిచేయరాదని సూచించిరి. ఖర్చు ఎక్కువ చేసుకొనవలచినపుడు దానికొరకు పన్నులకూడ వసూలుచేయుటకు సిద్ధంగా నుండాలని తియాబాల్జుగారనిరి.

గోపాల మీననుగారు ప్రభుత్వంవారిని ఋణమడుగుటకు బదులు ప్రభుత్వంవారికి ఋణపరిష్కారం నిమిత్తం యిపుడు సాలీనా యిస్తున్న రూ 10½ లక్షలను యీ కష్టకాలమునందు వసూలుచేయరాదని కోరుట మంచిదనియు, ఖర్చులు తగ్గించుకోవాలనియు చెప్పిరి. అంతేకాని మున్ముందు పన్నులు ఎక్కువచేయ దలచినట్లు యిపుడే నిశ్చయించుకో రాదనియు చెప్పిరి. ఎస్. రాజగోపాలనుగారు గూడ ఖర్చులు తగ్గించాలనియు, అసమర్థులను పనివారిని తొలగించాలనియు చెప్పిరి.

రా. బ. కృష్ణస్వామయ్యరుగారు ప్రభుత్వంవారు యిచ్చిన ప్రాతఋణాలకు వడ్డీరేటు తగ్గించుమని కోరుట సబబుగ నుండునని నిరి.

కమిషనరు యీ కరవుభత్యం యిచ్చుటకు ప్రభుత్వాన్ని ఉచితంగా గ్రాంటు అడుగుట సబబుకాదనియు, వడ్డీలేని ఋణం అడిగిన లభించుననియు తెలిపిరి. పన్నులు ఎక్కువచేయండి. ఋణంతీర్చుట కష్టం. కనుక గొప్పవారు పేదవారికష్టాలను తప్పించుటకు ఎక్కువపన్నులు యివ్వవలసియుండును. కొందరుసభ్యులు చెప్పినట్లు ఖర్చులు తగ్గించి పనివారిని తొలగించుటకు తానంగీకరించు చున్నా ననిరి. ప్రభుత్వంవారికి ఋణం తీర్చుటగూర్చి నమ్మకం కలిగించినగాని, కార్మికులకు సహాయం చేయడానికి డబ్బు త్వరగా రాదనిరి. ప్రాతఋణాలపై వడ్డీ తగ్గించుమని ప్రభుత్వంవారిని కోరుటకు వేరొక సందర్భంలో ప్రత్యేకంగా చర్చించాలనిరి. ప్రైవేటు ఋణాలు డిబెంచరులపై చాల ఎక్కువవడ్డీ యిస్తున్నామనిరి. రూ 50 లోపు జీతంగల వారందరికిగూడ కరవుభత్యా లిచ్చే సూచనలు చేయనున్నా మనిరి.

హామీదుఖానుగారు చర్చకు బదులు చెప్పుచు, అసాధారణవ్యయమునకు ప్రభుత్వమువారే తమపన్నులను ఎక్కువ చేసుకోనపుడు, కార్పొరేషను పన్నులు అధికం చేయమని కోరజాలరని తెలిపిరి.

మేయరు తీర్మానమును ఓటునకు పెట్టుచు విక్రయం పన్నునుండి వసూలయిన ద్రవ్యంలోనుండి ప్రభుత్వంవారు యీఋణం యివ్వవచ్చు ననిరి. నగరంలో అనేకవిచిత్ర యుద్ధకార్యాలు జరుగుచున్నందునే యీ విపరీతకరవుపరిస్థితు లేర్పడినవి కనుక, వారు కార్పొరేషనుకు సహాయం చేయవలెననిరి.

కమిషనరు సూచించిన కరవు భత్యం రేటుకన్న ఎక్కువ యివ్వాలని పకీరుస్వామి పిళ్లైగారి సవరణ ఓటునకు పెట్టగా 14 ప్రతికూలురు, 9 గురు అనుకూలురతో ఓడిపోయి హామీదుఖాను గారి తీర్మానం అంగీకరించబడెను.

మవుంటురోడునుండి సెట్పటులోనున్న మన్రో వంతెనవరకు ఉన్నరోడు మరమ్మత్తుకు రూ 80000 ఖర్చు మంజూరు చేయాలను తీర్మానంపై దీర్ఘముగు చర్చ జరిగెను. చివరకు ఆరోడుపై యిప్పటికి పని జరిగినంతవరకు ఖర్చు మాత్రం అంగీకరించబడెను. సభ ముగిసెను.

1 వ తరగతిలో నిరోధం

కళ్లికోట రాజాగారి ఫిర్యాదు

కటకం, సెప్టెంబరు 5:—

కళ్లికోట రాజాగారు, ఒరిస్సా శాసన సభ్యులు, ఇండియా డిఫెన్సు కౌన్సిలు సభ్యులు రిజర్వుచేసుకొన్న 1 వ తరగతి పైలుపెట్టెలో ముగ్గురు యూరోపియనులు పైటాయించి, రాజాగారిని రానివ్వలేదు. కటకంనుండి ఢిల్లీపోవుటకై మదరాసు మెయిలులో వారు తమకొరకై రిజర్వుచేయబడిన 1 వ తరగతి పెట్టెలో ఎక్కబోగా అందున్నదొరలు ఖాళీ చేయలేదు సరికదా, రాజాగారిని లోనికి రానివ్వలేదు. స్టేషను మాస్టరు మరోపెట్టె చూపినను పోవ నిరాకరించిరి.

అంతట కళ్లికోట రాజాగారు, వైస్రాయిగారి కార్యదర్శిగారికి, రైల్వే సభ్యునకు, బి. ఎన్. రైల్వే ఏజెంటుకి వెంటనే తంతివార్తలు పంపిరని తెలియుచున్నది.

బెల్లం ఎగుమతి నిషేధం

మదరాసు, సెప్టెంబరు 8:—

ప్రభుత్వ ప్రకటన యిట్లు గలదు:—

ఈరాష్ట్రంలో చక్కెర పక్కువగ నున్నందున బెల్లంధర పెరుగుచున్నది. బెల్లం యిండ్లలో బాడుకొనుటేగాక, బెల్లచక్కెర చేయుటకుగూడ ఉపయోగించబడుచున్నది. కంట్రోలు ధరలకు విక్రయించబడు చక్కెరచేయుటకు బెల్లం ఉపయోగించుటకన్న, కంట్రోలులేని ధరలపైనా బెల్లం విక్రయించుట మేలనే పరిస్థితు లేర్పడినవి. ఉత్తర హిందూస్థానము నుండి యీరాష్ట్రమునకు చాల కష్టంపై అతి స్వల్పంగా చక్కెరవస్తున్నది. కావున ఈరాష్ట్రంలోని బెల్లం బయటకుపోకుండా నిషేధించుట అవసరం. అందుచేత యీ రాష్ట్రి పరిహద్దులదాటి ఇండియాలో ఇతర భాగములకై, చివరకు బెల్లంగాని తాటిబెల్లంగాని 10-9-42 తేదీనుండి ఎగుమతిచేయరాదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేయుచున్నారు.

పుదుక్కోట, బంగనపల్లి, సాందూరు సంస్థానములకు, స్వంత ఉపయోగార్థం మూడు పిశలకు మించకుండా పట్టుకపోవు రవావాలకు యీ నిషేధాజ్ఞ వర్తింపదు.

కాయగూరలవృద్ధి

మదరాసు, సెప్టెంబర్ 7:—

గ్రామములందు, పట్టణములందున్న ఖాళీస్థలములో ధాన్యంకాక, యితర కాయధాన్యములు, పండించుటకు 1352, 1353, 1354 ఫస్లీలందు ప్రభుత్వమువారు పన్నువిధించరనియు, ముందుగ అనుమతి తీసుకొని ప్రభుత్వంవారి నీటివసతులు ఉపయోగించుకోవచ్చుననియు ప్రభుత్వంవారు నేడు ప్రకటించిరి.

మదరాసులో శిక్షలు

మదరాసు, సెప్టెంబరు 9:—

పెదునాయకను పేటలో ఊరేగింపు జరిపిన కన్నయ్య గోవిందస్వామి అను వారలకు 2 వ మేజస్ట్రేటు నిన్నను చెరి 6 నెలలు కఠినశిక్ష విధించిరి.

ఈశ్వర్సు

గనోక్వెల్ — అన్ని రోగములను అడ్డగించును. 24 గంటలలో నయము. పత్యంలేదు.

రత్నపురుషలేహ్యం — నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.

నకలు మందులు చూచి మోసపోకుడు.

"ఈశ్వర్సు" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

ఉక్కు ప్రతినిధి:

యుద్ధసామగ్రులను సరఫరా చేయుటలో, సమయం అర్థవైభవమునకు, చురుకుగాను, హృదయపూర్వకముగాను తోడ్పడుచున్నందులకు భారత ఇనిస్టులో పారిశ్రామికులకు అభినందనములు.

జనరల్ మేనేజరు:

నేను మీతో యేకీభవించుచున్నాను. స్టిర్లింగ్ వైపులు, వర్గములు, స్ప్రింగులు, పుష్‌బ్రాకెట్లు, రంగు, అద్దకము చేయు యంత్రములు, పైంటరింగ్ రేంజిలు మొదలగు ఉక్కుయంత్రములు లేకుండ మేము బ్రష్టుండైనవి కార్యమును సాధింపజాలవ యుండడివారము.



TATA AND SCOB

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటితము.

రాజా స్నో



సోపు-హేరాయిలు-స్నో

రాజా స్నో అందము నిచ్చును; అ. 12.

రాజా స్నో హేరాయిలు వెంట్రుకలను పెంచును; రు. 1/-

రాజా స్నో కస్తూరి సోపు, ఆరోగ్యము, అందము నిచ్చును. అ. 6/-

ఎలెక్ట్రిక్ PSG మోటార్



● శుద్ధ స్వదేశి ● మిక్కిలి సామర్థ్యముగా పనిచేయును.

● చాలకాలము నమ్మకముగా పనిచేయునని గ్యారంటీ యివ్వబడును.

పూర్తి వివరములకు:—

పి. ఎస్. జి. అండ్ సన్సు చారిటి యిండస్ట్రియల్ యిన్‌స్టిట్యూట్, కోయంబత్తూరు సౌత్ యిండియా.

ఆకసము

ఆక్రమించి

గెల్వొందుడు!

గవర్నరు

యుద్ధనిధికి

చందా నొసంగి

విమానములను

అధికముగా

చేర్పించుడు!

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు : తణుకు వి॥ గోదావరి.

Allenburys Glycerine & Black Currant PASTILLES

అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

P1 1-37

చర్మవ్యాధులు

తామర, పుళ్లు, దురదలు, కురుపులు, గాట్లు, గాయములు, గోకుడు పుళ్లు మొదలగు చర్మవ్యాధులన్నియు

జర్మెక్సు

వాడినచో మానిపోవును.

క్రిమిసంహారకమయిన అంజనము.

లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మక్యూటికల్సు లిమిటెడ్

పోస్టుబాక్సు 67, మద్రాసు.

నెం. 2

స్లేన్సు

శ్రేష్ఠమైన ప్రత్యేక ముడి నీలగిరి

కాఫీ

మా సీలువేసుబడిన సుద్దసంచి ప్యాకింగువలన, శుద్ధమైన కాఫీ విత్తులను పప్పుచేయుకలుగు మన్నాము మంచిని, పగిలిపోవు. మొత్తము తూకములో సరిగానుండును మీరు స్లేన్సుకు ఆర్డరుయిచ్చినచో, మోసపోరు. మీరు మంచి కాఫీని పుచ్చుకొనదల్చిన, దాపునున్న స్టాకిస్టులవద్ద 3 లేక 7 పౌనుల సంచిని కొనుడు 10 పౌన్లు, 30 పౌన్లు గోని సంచులను మద్రాసు రాజధానిలోను, బొంబాయికి దక్షిణపు వైపునను గల యే రైల్వేస్టేషనుల వద్ద కైనను ప్రత్యేకముగా ఉచితముగా డెలివరీచేయబడును

30 పౌ॥ బస్తాలు కలిగిన ప్రియురద్వారానును, 10 పౌ॥ అట్టెబు ప్యాకెజీలు కిరాణదారులగు ఉపకేంద్రములు జెలివరీచేయుట దగు వరకును బలువు అడచును వారి తెలిపి కొనుడు.

ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మూలకేంద్రము మేజంట్లు

స్లేన్సు అండ్ కో. లిమిటెడ్,

అన్నిపట్టణములలో యేజంట్లు గలరు.

కాఫీ నిబంధనలు యీ విలాసమునకు వ్రాసుకొనుడు :

విశ్వం బ్రదర్సు.

12 అండ్ 13 వైశాలశాల, మద్రాసు.

చెన్నరాష్ట్ర పరిస్థితి

ఉప్పుసత్యాగ్రహులకు శిక్షలు

ఆంధ్రదేశమున అరెస్టులు—శిక్షలు

ఒంగోలు, సెప్టెంబరు 7:—

ఇటీవల కనుపర్తి ఉప్పుకొటార్లలో ఉప్పుచట్టము నుల్లంఘించిన కొందరు సత్యాగ్రహులు అరెస్టుగావింపబడి నేటివరకు యీవూరి సబ్జైలునందు ఉంచబడిరి. వారి యొక్కయు, ఇటీవలనే డిఫెన్సు ఆఫ్ ఇండియా చట్టంక్రింద టంగుటూరులో అరెస్టుగావింపబడిన రామచంద్రుని వెంకటప్పగారి యొక్కయు కేసులు యీవూరి అదిషనల్ స్టిప్టిక్లాస్ మేజస్ట్రీటు జనాబ్ మహమ్మద్ అన్సారిసాహెబ్‌గారు నిన్న విచారించి, నేను తీర్పుచెప్పిరి.

ఉప్పుసత్యాగ్రహులు:—శ్రీ సాగి విజయరామరాజు (దేవరంపాడు), శ్రీ సుబ్బాపల్లి అదినారాయణ (కొలదనకోట), శ్రీ పెద్ది కొట్ల రామచంద్రరావు (వంగోలు), డా॥ కె. నారాయణరావు (అమ్మనబ్రోలు), షేక్ చింగీసా సాహెబ్ (అమ్మనబ్రోలు) వీరందరు ఐ. పి. సి. 143, 147, ఉప్పుచట్టం 74, డిఫెన్సు ఇండియా చట్టం 38 (5) సెక్షనులక్రింద చార్జీచేయబడిరి. మొదటి నలుగురికి సెక్షన్ 143, 447 ఐ. పి. సి. క్రింద 6 మా, 3 మాసములు, ఉప్పు చట్టంక్రింద 6 మాసములు, ఇండియారక్షణచట్టంక్రింద 2 సంవత్సరములు కఠినశిక్ష విధించుచు, శిక్షలన్నీ ఒకేసారి కలసి అనుభవించులాగున మేజస్ట్రీటుగారు తీర్పునొసంగిరి. అందరికి సి తరగతి యొసంగిరి.

షేక్ చింగీసా సాహెబ్‌గారు అనారోగ్యముచే తుమాపణ యొసంగినందున మేజస్ట్రీటుగారు దయదలచి పై అన్ని సెక్షనులక్రింద చార్జీచేసి 15 రోజులు విడిఖైదుమాత్రం విధించిరి.

శ్రీ రామచంద్రుని వెంకటప్పగారిని డిఫెన్సు ఆఫ్ ఇండియాచట్టం 38 (5) క్రింద చార్జీచేసి 2 సం॥ల కఠినశిక్ష విధించిరి. (సి) క్లాసు ఒసంగబడినది.

వీరందరిని అలీపురం జైలుకు కొనిపోగలరని తెలియుచున్నది. (స్వ. వి.)

శ్రీ మాజేటి నాగపున్నయ్యగారికి 6 మాసముల కఠినశిక్ష

తెనాలి, సెప్టెంబరు 7:—

తెనాలి తాలూకా, దుగ్గిరాల వాస్తవ్యులు శ్రీ మాజేటి నాగపున్నయ్యఅనువారికి ఇండియా డిఫెన్సుయాక్టు 35, 38 సెక్షన్ ప్రకారం తెనాలి డిప్యూటి కలెక్టరు వి. శివశంకరం పిళ్లెగారు 6 మాసముల కఠినశిక్షయు, 50 రూపాయిల జరిమానాను విధించిరి. శ్రీ నాగపున్నయ్యగారు తెనాలి డిప్యూటిమూపరీ మెండెంటుగారిని వుద్యోగమునకు రాజీనామానివ్వమని వుత్తరము వ్రాసినందులకు పైశిక్షవిధింపబడెను. ఆలేఖ శ్రీ నాగపున్నయ్యగారు వ్రాసినట్లు వొప్పుకొనిరి.

తెనాలిలో స్త్రీల అరెస్టులు

తెనాలి, సెప్టెంబరు 7:—

శ్రీమతి రావెళ్ల వెంకాయమ్మ (చేబ్రోలు) శ్రీమతి పెదురుగల కాసల్యమ్మ (మూలపాడు) శ్రీమతి ఉప్పల అన్నపూర్ణమ్మ (గోళ్ల మూడిపాడు) శ్రీ ఆరుమళ్ల ఉషాదేవి (కూచిపూడి) గార్లు తెనాలి సబ్‌కోర్టులో ప్రవేశించి పికెటింగు జేసినందులకు నిన్నటి మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి పోలీసువారు పైనలుసరిని అరెస్టు గావించి తెనాలి సబ్‌జైలునందుంచిరి.

మరి ఇరువురి అరెస్టు

తెనాలి, సెప్టెంబరు 7:—

తెనాలిలో శ్రీ గుండాబత్తుని బసవయ్య కుమారుడు వెంకటకృష్ణారావు (తెనాలి), శ్రీ కొమరపోలు జగన్నాథరావుగార్లు గోడలమీద నిషేధవాక్యములు వ్రాసినారని ఇండియా డిఫెన్సుయాక్టు ప్రకారం తెనాలి పోలీసువారు అరెస్టు గావించి తెనాలి సబ్‌జైలులో నుంచిరి. (స్వ. వి.)

ఆచార్య రంగా అరెస్టు—విడుదల

నిడుబ్రోలు, సెప్టెంబరు 8:—

ఆచార్య రంగాగారిని 5 వ తేదీ సాయంత్రం బాపట్ల పోలీసు యిన్‌స్పెక్టరుగారు అరెస్టుచేసిరి. యీ రోజు మధ్యాహ్నం 2 గంటలకు వారిని పొన్నూరు సబుజైలు నుంచి విడుదలచేసి పొన్నూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు పోలీసువారు బస్‌మీద శ్రీ ఆచార్య రంగా యింటివద్దకు తీసుకొనివచ్చి వదలివేసిరి.

నిడుబ్రోలు కర్ఫ్యూ ఉత్తరువు రద్దు

సెప్టెంబరు 8:—పొన్నూరు నిడుబ్రోలులో అమలుపర్చిన కర్ఫ్యూ ఆర్డరు 7-9-42 వ తేదీ నుంచి తిరిగి అమలులో పెట్టలేదనియు రద్దుచేసినట్లు ఆఫీసర్సు చెప్పిరి.

కమ్యూనిస్టుల అరెస్టు

నరసరావుపేట, సెప్టెంబరు 6:—

కమ్యూనిస్టు పార్టీకి చందిన శ్రీ ఫులుపుల వీరయ్యగారిని స్థానిక పోలీసువారు యీ రోజు యిచ్చట అరెస్టుజేసిరి. శ్రీ శ్రీ గిరిరాజసత్యనారాయణ, తురుమెళ్ల సీతారామయ్య, మోటూరు పరంధామయ్య మొదలైన కమ్యూనిస్టులను యీ దివం పోలీసువారు యిచ్చట అరెస్టుజేసి స్థానిక సబ్‌జైలునందు దుంచిరి. (స్వ. వి.)

రామచంద్రపురం తాలూకాలో అరెస్టులు

రామచంద్రపురం, సెప్టెంబరు 7:—

శ్రీ అయ్యల సోమయాజుల కామేశ్వరరావుగారిని, ఉపన్యాసము యిచ్చినందుకుగాను పాటిగిడ్డల్లి గ్రామములో 4-9-42 తేదీ డిఫెన్సుచట్టము క్రింద అరెస్టుచేశారు.

శ్రీ పాలిపూడి కామేశ్వరరావుగారిని, ఉపన్యాసము యిచ్చినందుకుగాను కోటిపల్లి గ్రామములో 5-9-42 తేదీని డిఫెన్సు చట్టముక్రింద అరెస్టుచేశారు.

శ్రీ కర్లపల్లి రామమూర్తిగారు (ద్రాక్షారామ) పోలీసు, ఎక్సయిజు సబ్ యిన్‌స్పెక్టర్లగార్లకు తమపదవులకు రాజీనామా నివ్వమని కోరుచు ఉత్తరములు వ్రాసినందుకు డిఫెన్సుచట్టముక్రింద ద్రాక్షారామలో నిన్న అరెస్టుచేశారు. ముగ్గురిని రిమాండునందుంచారు.

వేలూరు సదానందంగారికి శిక్ష

బెజవాడ, సెప్టెంబరు 5:—

రాజద్రోహకర వుపన్యాస మిచ్చినందులకుగాను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ఆఫీసునుమూస్తా వేలూరు సదానందంగారికి బెజవాడ సబుకలెక్టరుగారు ఆరుమాసములు శిక్ష రు. 100/-లు జరిమానా చెల్లించనిచో ఒకనెల ఖైదు విధించుచూ సి. తరగతినిచ్చిరి. బి- తరగతికి సిఫార్సుచేసిరని తెలిసినది.

గరికపాడు లూటీకేసులో అరెస్టులు

పొన్నూరు, సెప్టెంబరు 7:—

ఇంటూరిలోని ఒక ఫ్యాక్టరీ మేనేజరుగారైన శ్రీ గడ్డిపాటి దేవయ్యగారి తాలూకు బియ్యము పడవమీద పోవుచుండగా క్రిందటినెల 13 వ తేదీన, గరికపాడు గ్రామ పరిహద్దులలో కొంతమందిజనులు దానిని కోచినారని ఆయూరి మునసబుగారివలన 80 మంది మీద రిపోర్టుకాబడినది. దానివిషయములో దర్యాప్తు జరుగగా పోయినసొత్తు చాలవరకు దొరకినది. 3 వ తారీఖున యీయూరి సబ్‌ఇన్స్పెక్టరుగారు, మలబారు స్పెషల్ పోలీసు బృందముతో వెళ్లి అద్భుత 24 మందిని అరెస్టుగావించినారు.

ముద్దాయిలు సబ్‌మాజిస్ట్రేటుగారి యొద్ద జైలుకు అర్జీపెట్టుకోగా, అందరికి జైలు ఒసగబడి విడుదలఅయినారు. (స్వ. వి.)

పొన్నూరు

సెప్టెంబరు 6:— ఈ రోజు సాయంత్రము కొల్లి సుబ్బయ్య అను నిడుబ్రోలు యువకుని పోయినసెల అల్లరుల సందర్భములో అరెస్టుజేసి యిచ్చట జైలుకు తీసుకొనివచ్చినారు.

చోడవరం

సెప్టెంబరు 5:—చోడవరంలో యెరస్టు చేయబడి, నర్సీపట్నం తీసుకొనిపోబడి శ్రీ దిసుమర్తి వెంకటరామస్వామి బి. ఎ. బి. ఎల్. గారికి 6 మాసములు విడిఖైదును, ఎ- క్లాసును విధించి బళ్లారి జైలుకు పంపిరి.

నందివల్లి గ్రామగాస్తవ్యులును, శ్రీ విజయనగరం మహారాజా సంస్కృత కళాశాలలో 2 సం॥ విద్వాన్ విద్యార్థియు అగు పేరి శ్రీరామమూర్తిగారు వయస్సు 20 సం॥ చోడవాడ గ్రామంలో, నిషేధ అచ్చు కరపత్రములు పంచుచుండగా, చోడవరం పోలీసువారిచే 4-9-42 తేదిని ఎరస్టుచేయబడిరి. ఆజెంటనే చోడవరం క్యాంపులోనున్న డివిజనల్ ఆఫీసరు, స్కాట్‌గారు విచారించి 9 మాసముల కఠిన శిక్ష విధించిరి. బళ్లారి జైలుకు మార్చాడు ఉదయం తీసుకొనిపోయిరి.

గుడ్లవల్లేరు

సెప్టెంబరు 7:—గుడ్లవల్లేరు యువజన సంఘ కార్యనిర్వాహక సభ చావరాల సర్కారావుగారి అధ్యక్షతను రాజేశ్వర గ్రంథాలయములో సమావేశమై మహాదేవ దేశాయి మరణమునకై వారి కుటుంబమునకు ఈసంఘం సానుభూతి తెల్పుచును, ప్రభుత్వవిధానమునకు అసమ్మతి తెల్పుచును, జాతీయప్రభుత్వమును స్థాపించవలెననియు, కయ్యూరు రాజకీయ ఖైదీల ఉరిశిక్ష రద్దుచేసి మరతులు లేకుండా విడుదలచేయవలెననియు, మంగళాపురం రైతు కూలీలపై కేసులను యెత్తివేసి కూలీలకు న్యాయం కలుగజేయవలెనని ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానముచేసిరి.

వెంటపాడు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 7:—

వెంటపాడు హైస్కూలు విద్యార్థి, పెద నిండ్రకొలను గ్రామస్థుడు మందలపర్తి సారంగపాణి దుర్గాప్రసాదరావు యిటీవల వెంటపాడులో జరిగిన అల్లర్ల సందర్భమున నేడు అరెస్టు చేయబడెను:

వెంటపాడులో ఆగస్టు 18 తేదీన జరిగిన అల్లర్ల సందర్భమున ఈక్రిందివారిపై సెక్షను 35 ఇండియా రక్షణచట్టము క్రింద (పోస్టాఫీసు, పి. డబ్ల్యు. డి. కార్డులు తగులబెట్టుట) చార్జి దాఖలు చేయబడెను. కాని క్రింది మొదటి అయిదుగురు అరెస్టు చేయుటకు పోలీసువారికి చిక్కుటలేదు. 1. భూరావ్ అనే బేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, 2. మందలపర్తి చలపతిరావు, 3. మందలపర్తి సారంగపాణి దుర్గాప్రసాదరావు, 4. మవులూరి పాపా 5. గోపరాజు కృష్ణమూర్తి, 6 తాడేపల్లి ముసలయ్య, 7. వరదా బ్రహ్మానందం, 8. చిలుకూరి వీరభద్రయ్య, 9. మెండు నరసింహారావు, 10. కాళ్లకూరి నరప్రసాదరావు, 11. కిలారి వేంకటరావు, 12. పట్టి వేంకటరావుగార్లు. చివరివారిల్లో 6 నుండి 12 వరకు అరెస్టయి తాడేపల్లిగూడెం సబుజైలునందు వీరూరుకు మార్చబడిరి. (స్వ. వి.)

అమలాపురం అరెస్టులు

అమలాపురం, సెప్టెంబరు 7:—

శ్రీ భూపతిరాజు సుబ్బరాజుగారు, భమిడి లక్ష్మీనృసింహశర్మగారు, జె. వి. ఎస్. చౌదరిగారు, ఆకెళ్ళ జయరామదీక్షితులుగారు, గోదావరి వల్లభేశ్వర శర్మగారు, వాజపేయాజుల సుబ్రహ్మణ్యంగార్లు అర్డరును నిన్న సాయంకాలం అరెస్టు చేయబడి సబుజైలులో నుంచబడిరి. వీరు ఏడుగురు కాంగ్రెసు జెండాలతో తిరిగి గాంధికి జేయని ప్రబోధం గావించిరి. (స్వ. వి.)

భారత అసెంబ్లీ చర్చలు

సర్వసమ్మత పరిష్కార మార్గావసరము

భారత ప్రభుత్వమునకు పటేలుభాయి లాల్జీగారి సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 8:—

భారతఅసెంబ్లీసభలను జరుపుటనుగురించి అసెంబ్లీ యిండిపెండెంటుపార్టీకి యిపుడు నాయకుడుగానున్న పటేలుభాయి. ఏ. లాల్జీగారి కీలాగు వక్త ప్రకటన చేశారు.

"ఈనెల 14వ తేదీనుంచి ఢిల్లీలో భారత అసెంబ్లీసభలు జరుగుతాయి. దురదృష్టము వల్ల యిపుడు దేశములో కలిగిన మిక్కిలి ప్రమాదకరమైన రాజకీయస్థితిని గురించి చర్చించుటకు సభ్యులకవకాశమునకలిగించుటకై రాజప్రతినిధి అసెంబ్లీ సభలను నిర్ణీత కాలముకంటె చాలాముందుగానే జరుపుటకు నిశ్చయించారు. దీనివల్ల అన్నిపార్టీలవారికిన్ని సంతృప్తికలుగగలదు.

"ఈసభలలో చర్చలు కేవలము ఆక్షేపణలుగా వుండకూడదు. అవి ముఖ్యముగా కార్యసాధకములుగానే వుండవలెను." అని భారత స్టేటుకౌన్సిలు సభ్యుడైన పండిత హృదయనాథ కుంజ్రూగారు చేసిన ప్రకటనను నేను మనఃపూర్వకముగా బలపరుస్తున్నాను.

గతనెల 8 వ తేదీని బొంబాయిలో కాంగ్రెసు ప్రధాననాయకుల నందరిని అరెస్టుచేశారు. అప్పటినుంచిన్నీ దేశమందంతటను దురాగ్రహావేశధరితులైన జనసముదాయములు మిక్కిలిగర్హ్యములైన అరాజకకృత్యములను చేస్తున్నారు. దేశములో ప్రజల ప్రశాంత జీవనమునకు ముఖ్యావసరములైన వాటి నన్నిటిని ప్రబలమైన దౌర్జన్యములతో ధ్వంసము చేస్తున్నారు. దేశములో లా అర్డరులకు భంగము కలిగినయెడల యే ప్రభుత్వమున్ను వక్కరోజైనాకూడా సరిగా పని చేయజాలదు. అందువల్ల లా అర్డరులను నిలువబెట్టుటకు తమ కిష్టములేకపోయినా కూడా యిండియా దొరతనమువారు కఠిన విధానమునవలంబించుట తప్పనిసరిగా యేర్పడ్డది.

దీనినిగురించి అసెంబ్లీలో చర్చించుటలో అందరికీ సమ్మతమైన వక పరిష్కారమును కుదుర్చుటకే సభ్యులందరున్ను ముఖ్యముగా పూనుకోవలెను. వారు తమబాధ్యతను గుర్తించి వుద్రేకమున్ను పక్షపాతమున్ను లేకుండా తమ అభిప్రాయములను తెలుపుతారని నేను గట్టిగా నమ్ముతున్నాను. మా ఇండిపెండెంటు పార్టీవారు ప్రస్తుతమేర్పడిన మిక్కిలి ప్రమాదకరమైన స్థితిని గుర్తించుటలో తక్కినపార్టీలవారికి వెనుదీయరని నేను నమ్ముతున్నాను.

దొరతనంవారి రిప్పుడు తమప్రతిష్ట మొదలైన వాటినిగురించి ఆలోచించగూడదు. వారు దాపరికములేకుండా అన్నివిషయములను పూర్తిగా వెల్లడిచేయవలెను. పార్లమెంటుసభలో బ్రిటను దొరతనమువారిమీద 1942 జూలై 2 వ తేదిని అవిశ్వాస తీర్మానము వుపపాదించబడెను. అప్పుడు ప్రధాన మంత్రి చర్చిలుగా రవలంబించిన పద్ధతినే యిప్పుడు భారతఅసెంబ్లీలో యిండియా ప్రభుత్వమువారి ప్రతినిధులుకూడా అవలంబించవలెను. అప్పుడు పార్లమెంటుసభలో చర్చిలుగారీలాగు చెప్పారు.

"యుద్ధసమయములోకూడా మన పార్లమెంటుకి సంస్థల కన్నిటికి అవ్యాహతమైన స్వాతంత్ర్యముండుట మిక్కిలి విఖ్యాతమైన వుదాహరణముకాదా? ప్రజలకు ప్రభుత్వమువిూద విశ్వాసము తగ్గిపోయేలాగుచేయుటకున్ను, మంత్రులు అసమర్థులనిరుజువుపరుచుటకున్ను, సివిలు అధికారులు తమకు చేస్తున్న సహాయమువిూద సేనలకు అపనమ్మకమును కలిగించుటకున్ను, కార్మికులకు అవిశ్వాసమును కలిగించుటకున్ను, ప్రభుత్వ సభ్యులందరున్ను అనామకులు ప్రధాన మంత్రి చేతిలో వీరు కీలుబొమ్మలు అని ప్రజలనమ్మేలాగు చేయుటకున్ను, బ్రిటనుదేశములో ప్రజలందరున్ను సర్వ శక్తులను వినియోగించారు. ప్రపంచములో అన్ని దేశములకు కూడా తంతివార్తలను పంపారు. రేడియోద్వారా ప్రకటనలను చేశారు. అందువల్ల మన మిత్రుల కందరికిన్ని అధికమైన సంతోషమున్ను, మన శత్రువులకు అధికమైన వుల్లాసమును కలిగాయి. ప్రజలకున్ను సభ్యులకున్ను యిటువంటి స్వాతంత్ర్యముండుటకు మరేదేశములోను ప్రభుత్వమువారంగీకరించరు. యుద్ధసమయములో అసలే అంగీకరించరు. బ్రిటనులో ప్రజల కందరికిన్ని యుద్ధసమయములో కూడా యిటువంటి స్వాతంత్ర్యముండవలె ననియె నేను పోరుతున్నాను."

అనధికారసభ్యులుపపాదించగోరిన తీర్మానములు

భారత అసెంబ్లీలో యీదిసువ తీర్మానములనుపపాదిస్తామని ముస్లింలీగుపార్టీకిచేరిన సర్ జియాద్దీను అహమదు, ఘులాంభీకనయిరంగుగార్లు నోటీసు యిచ్చారు.

1. ఇండియా దొరతనమువారు వుత్పత్తి (ప్రొడక్షను) శాఖను ప్రత్యేకముగా యేర్పరచవలెను.

2. గోదుమలను వస్త్రములు మిక్కిలి తక్కువ ధరకు అమ్మేలాగుచేయుటకు తగిన సాధనములను పద్ధతులను సూచించుటకు ప్రజల ప్రతినిధులతోను యిండియా ప్రభుత్వ ప్రతినిధులతోను రాష్ట్రీయ ప్రభుత్వముల ప్రతినిధులతోను కూడిన సభను జరుపుటకు యిండియాదొరతనమువారు ఏర్పాటు చేయవలెను.

3 ఒక్క మనుష్యునకు ముఖ్యముగా లభించవలసిన ఆహారముయొక్క పరిమితిని నిర్ణయించవలెను. ఆ పరిమితికి తగ్గకుండా ఆహారము ప్రతిమనుష్యునకున్ను లభించేలాగు చెయ్యవలెను. ప్రతిపదార్థమునకు ధరను చాలా తక్కువగా నిర్ణయించవలెను. రైతులున్ను వర్తకులున్ను పదార్థములను అమ్మకుండా నిలువచేస్తున్నారు. వీరిలాగు చేయకుండునట్లు వుత్తరువులను చెయ్యవలెను.

4 ఎవరో కొంతమంది ఆహారపదార్థములను ప్రజలకు ముఖ్యావసరములైనవాటిని మరికొన్నిటిని శాసనముచేస్తూ వుండుట మిక్కిలి శోచనీయము. వీటినష్టమును వీటిని నష్టపరుస్తున్నవారు మాత్రమే భరించవలెను గాని తక్కిన ప్రజలందరున్ను భరించగూడదు."

అధికారమును దుర్వినియోగము చేయుట

5. "దేశములో జరుగుతున్న అల్లరుల నడచుటలో అధికారులు తమ అధికారమును దుర్వినియోగము చేస్తున్నారన్న నిందనుగురించి విచారణచేయుటకు అసెంబ్లీ సభ్యులలో 9 మందిని ఒక విచారణసంఘముగా యేర్పరచవలెను. వీరిలో ప్రభుత్వోద్యోగులు కానివారే మిక్కిలి హెచ్చుమంది వుండవలెను."

అనే తీర్మానమును వుపపాదిస్తామని సేమనలిస్టుపార్టీకి చేరిన పండిత ఎల్. కే. మయిత్ర, ఏ. ఎన్. ఛటోపాధ్యాయిగార్లు నోటీసు యిచ్చారు.

కాంగ్రెసువారిని వదలగూడదు

"కాంగ్రెసువారు సత్యాగ్రహమును నిలిపేవరకున్ను యిపుడు అరెస్టుచేయబడిన కాంగ్రెసు డిటనసుల నెవరినిన్ని వదలగూడదు."

అనే సవరణను వుపపాదిస్తానని సేమనలిస్టుపార్టీ డిప్యూటీ లీడరు జమునాదాసు మెహతాగారు నోటీసుయిచ్చారు. ఈ పార్టీ నాయకుడైన డా॥పి. ఎన్. బెనర్జిగారు రోకఅడ్జర్నమెంటు తీర్మానము నుపపాదించారు. దానికీసవరణను మెహతాగారుపపాదిస్తారు. (అ. ప్రె.)

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారు

పెషావరు, సెప్టెంబరు 8:—

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, డా॥ ఖాన్ సాహెబుగార్లు పెషావరు నగరంలో ఉప్పుమండివద్ద నిన్నరాత్రి బహిరంగసభలో ఉపన్యసించిరి. ఖాన్ ఆలీనుల్ ఖాన్‌గారు అధ్యక్షత వహించిరి. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారు యీసభలో సుమారు ఒకగంట సేపు మాట్లాడిరి. (అ. ప్రె.)

బొంబాయి- మదరాసు తంతివార్తలు చాల ఆలస్యమగునని అధికారులు ప్రకటించుచున్నారు.

మదరాసు గవర్నరు యుద్ధనిధి 7 వ తేదీ సాయంకాలానికి రూ 2,08,48,667-12-4 వసూలయింది.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా

పాలసుగంధితైలం

సవా మేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు, మొలి వాటిని ఖండించును. 20 తులి డబ్బి 1/4 వి. పి. 0-7-0 పి. శ. ఎ. అండ్ కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. No. 5.

IF YOU ARE YOUNG & SMART

and if you are between 17½ and 24 years of age, and have studied up to matriculation or equivalent educational standard, there are good opportunities and prospects for you in the R.I.N. branch of visual signalling and wireless telegraphy.

VACANCIES IN THE R·I·N

Your job will be interesting. It will *pay* you well and *train* you at the same time. You can apply at once to the nearest Recruiting Office or Technical Recruiting Office for forms and relevant literature.

COMMUNICATIONS BRANCH

You will take up Visual Signalling or Wireless Telegraphy—both interesting occupations that will provide you with a trade after the war. Wireless, in particular, is a training that is valuable at any time.

GOOD PAY & PROSPECTS

Starting at Rs. 60/- per month for Ordinary Signalman/Ordinary Telegraphist and rising up to Rs. 110/- per month for Chief Petty Officer Telegraphist/Chief Yeoman of Signals, and on promotion to Warrant Rank, Rs. 460/- per month. Good conduct pay from Rs. 2/- to Rs. 4/- per month, Non-Substantive Allowance from Rs. 3/- to Rs. 15/- per month. APPLY TO-DAY!

THERE'S A JOB FOR YOU IN THE R·I·N



Printed & Published by S. Samohu Prasad at the Andhra Patrika Press, 75 Thambu Chetty Street Madras.